బహిర్గతం కాని రంగులు
రూ॥140/-
పేజీలు:140

నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

ఎసిబికి చిక్కిన మున్సిపల్ కమిషనర్

తెలంగాణకు న్యాయబద్ధంగా నిధులు కేటాయించాలి

త్వరలో రెండ విడత రుణమాఫీ

లోపలి పేజీల్లో..

సంపుటి 27, సంచిక: 39 | మంగళవారం | 23-07-2024 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | ఖమ్మం : 8+8 | కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00

## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

**ఈ నెల 25న బడ్జెట్**

**24 నుంచి శాసనమండలి సమావేశాలు**

ప్రజాపక్షం / హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఈనెల 23వతేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. శాసనమండలి సమావేశాలు ఈనెల 24వ తేదీ నుంచి జరగనున్నాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కానుంది. అనంతరం బిఎసి సమావేశంలో అసెంబ్లీ నిర్వహణ తేదీలను ఖరారు చేయనున్నారు. ఈ నెల 25వ తేదీన అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీ, శాసనమండలి సమావేశాల సంబంధించి నోటిఫికేషన్‌ను గవర్నర్ గత గురువారం జారీ చేసిన విషయం తెలిసిందే. సుమారు పది రోజుల పాటు అసెంబ్లీ తరువాయి 2లో



## గెస్ట్ లెక్చరర్ల గౌరవ వేతనాల పెంపునకు ఓకే

ప్రజాపక్షం / హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పని చేస్తున్న 1654 గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగ భద్రత, గౌవర వేతనాల పెంపు విషయమై ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశంను ఆదేశించారు. సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కటకం తరువాయి 2లో

# 6.57 % వృద్ధిరేటు



## ఆర్థిక సర్వే ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ:** ఈ ఆర్థిక సంవత్సరంలో 6.5 నుంచి 7 శాతం వృద్ధి రేటు నమోదు చేసే అవకాశం ఉందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు కొనసాగినా దేశీయ వృద్ధి చోదకాలు ఆర్థికానికి అండగా నిలిచాయని పేర్కొంది. దేశంలో ఆర్థిక వ్యవస్థ భవిష్యత్‌లో వృద్ధిలో ముందుకు దూసుకెళ్లనుంది తెలిపింది. అంతర్జాతీయ భౌగోళిక పరిణామాలు, వాటి ప్రభావం ఆర్‌బిఐ ద్రవ్య విధాన నిర్ణయాలను ప్రభావితం చేయవచ్చని, ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. కేంద్రమంత్రి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్థిక సర్వే ప్రవేశపెట్టారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి మంగళవారం బడ్జెట్ సమర్పించనున్న వేళ సోమవారం ఆర్థిక సర్వేను సభ ముందుంచారు. దీంతో పాటు గణాంక అనుబంధాన్ని కూడా సభ ముందుంచారు. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత ఏడాది కాలంలో దేశ ఆర్థిక పనితీరును, రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఆర్థిక సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనమిక్ డివిజన్ ఈ సర్వే రూపొందిస్తుంది. తొలుత 1950–51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. కార్పొరేట్, బ్యాంకింగ్ బ్యాలెన్స్ షీట్స్ బలంగా ఉన్నాయని, ప్రైవేటు పెట్టుబడుల వృద్ధికి ఇది దోహదం చేస్తుందని ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. భారత వృద్ధిలో క్యాపిటల్ మార్కెట్‌లది కీలక పాత్ర అని, భౌగోళిక రాజకీయ, ఆర్థిక పరిణామాలను తట్టుకోలదని ఆర్థిక సర్వే తెలిపింది. పెరిగిన చైనా ఎఫ్‌డిఐలు ప్రపంచంలో భారత సరఫరా చైన్‌లో భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు ఎగుమతులకు ఊతమివ్వడానికి సహాయపడుతుందని, దేశంలో నిరుద్యోగిత తగ్గుముఖం పట్టిందని చెప్పుకొచ్చింది. 2022–23 నాటికి నిరుద్యోగిత రేటు 3.2 శాతానికి తగ్గిందని, ఆటోమొబైల్ రంగంలో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం వల్ల రూ.67,690 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని, ఇందులో రూ.14వేల కోట్లు కార్యరూపం దాల్చాయని వివరించింది. భారత ఆర్థిక వ్యవస్థ కోవిడ్ అనంతరం పుంజుకునేందుకు విధాన రూపకర్తలు చేసిన ప్రయత్నం ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తుందని ఈ సర్వే పేర్కొంది. ప్రపంచ అస్థిరతల నడుమ 'అధిక వృద్ధి తరువాయి 2లో

## ఆర్థిక సర్వే వాస్తవ విరుద్ధం



● 'వికసిత్ భారత్' కార్పొరేట్ల కోసమేనా? ● సిపిఐ జాతీయ సమితి విమర్శ

**న్యూఢిల్లీ:** కేంద్రంలోని మోదీ సర్కారు లోక్‌సభలో ప్రవేశపెట్టిన 2023–24 ఆర్థికసర్వే దేశంలో వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ఉందని, ప్రభుత్వం కేవలం కార్పొరేట్లకు సేవలందిస్తున్నట్లుగా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) విమర్శించింది. ఈ మేరకు సిపిఐ జాతీయ ప్రధానకార్యదర్శి డి.రాజా సోమవారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. ఆర్థిక స ర్వే మోదీ సర్కారు వాస్తవానికి దూరంగా ఉన్నట్లు మరోమారు తరువాయి 2లో



మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు

# రూ.10 వేల కోట్లు కేటాయించండి

గ్యాస్ సబ్సిడీ ఓఎంసీలకు ముందుగానే చెల్లించే అవకాశం కల్పించండి

పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి

ఢిల్లీలో కేంద్ర మంత్రులు సిఆర్ పాటిల్, హర్‌దీప్ సింగ్ పూరీ, జోషిలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి

ప్రజాపక్షం / హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద రూ.10 వేల కోట్లు కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో 55 కిలోమీటర్ల మేరకు ప్రవహిస్తున్న మూసీ నదిని దేశంలో మరెక్కడ లేని విధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు సి.ఆర్.పాటిల్, హర్ దీప్ సింగ్ పూరీ, ప్రహ్లాద్ జోషిలను ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి, రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు. హైదరాబాద్ తరువాయి 2లో

## దేశ పరీక్షల వ్యవస్థలోనే పెద్ద సమస్య

పరీక్షల వ్యవహారం ఫ్రాడ్‌గా మారిందని ప్రతిపక్షనేత రాహుల్ విమర్శ




**న్యూఢిల్లీ :** కేంద్రంలోని ఎన్‌డిఎ సర్కార్ మూడవసారి కొలువుదీరిన తరువాత తొలిసారి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సోమవారం నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంకు చర్చకు వచ్చింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతుండగా, విపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఎంపిల నినాదాలతో సభలో గందరగోళం నెలకొంది. పరీక్షా పత్రాల లీకేజీ అంశంపై కాంగ్రెస నేత రాహుల్ నేతృత్వంలోని ప్రతిపక్షం కేంద్రసర్కార్‌పై తీవ్ర విమర్శలు చేసింది. దేశంలో పరీక్షల వ్యవస్థలో అత్యంత తీవ్ర సమస్య ఉందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ ఆరోపించారు. పేపర్ లీకేజీలపై కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తనను తప్ప అందరినీ నిందిస్తున్నారన్నారు. ప్రతిపక్షాల ఆందోళనల మధ్య ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడతూ తమ ప్రభుత్వం సమష్టిగా జవాబుదారీగా ఉంటున్నారు. గత ఏడేళ్లలో పేపర్ లీకేజీలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని మంత్రి స్పష్టం చేశారు. అయితే పేపర్ లీకేజీపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశించే ప్రయత్నిస్తుండగా, అన్ని పరీక్షల గురించి ప్రశ్నలు లేవనెత్తడం సరికాదని, మెరుగైన పరీక్షా విధానాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని సభ్యులు చర్చించాలని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. అనంతరం రాహుల్ మాట్లాడుతూ పేపర్ లీక్‌పై మంత్రి (ధర్మేంద్ర ప్రధాన్) తనను తప్ప అందరినీ నిందించారని అన్నారు. 'నీట్' విషయంలోనే కాకుండా మన పరీక్షా విధానంలో చాలా తీవ్రమైన సమస్య ఉందని యావద్దేశానికి స్పష్టంగా అర్థమైందని, అయితే మంత్రి మాత్రం తరువాయి 2లో

## కన్వర్ యాత్రలో పేర్ల ప్రదర్శనపై స్టే

**రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం: సుప్రీం**

**న్యూఢిల్లీ:** కన్వర్ యాత్ర(కావడి యాత్ర) మార్గంలోని తినుబండారాల యజమానులు బయట తమ పేర్లు తప్పనిసరిగా ప్రదర్శించాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు జారీ చేసిన ఆదేశాలపై సుప్రీం కోర్టు సోమవారం మధ్యంతర స్టే విధించింది. షాపు యజమానులు తమ షాపుల ముందు తమ పేరు లేదా గుర్తింపు చూపించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. తయారు చేస్తున్న ఆహారాన్ని మాత్రమే ప్రదర్శించాలని దుకాణదారులను ఆదేశించింది. ప్రభుత్వాల ఆదేశాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయమూర్తులు జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ ఈ ఆదేశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సమాధానమివ్వాలని కోరింది. ఆహార విక్రయదారులు యజమానులు, ఉద్యోగుల పేర్లు రాయాలని బలవంతం చేయరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. తదుపరి విచారణను జులై 26కి వాయిదా వేసింది. ప్రభుత్వాల ఆదేశాల అమలును నిషేధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ తరువాయి 2లో



### సుప్రీం తీర్పు హర్షణీయం

కావడి యాత్రలు కొనసాగే మార్గం వెంబడి ఉన్న హోటళ్లు, ధాబాలు, తోపుడు బండ్ల ముం దు వాటి యజమానులు, ఉద్యోగుల వ్యక్తిగత వివరాలతో బోర్డులు పెట్టాలంటూ ఉత్తప్రదేశ్‌లోని బిజెపి ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను నిలిపివేస్తూ సుప్రీం కోర్టు తాత్కాలిక 'స్టే' ఉత్తర్వులివ్వడాన్ని సీపీఐ స్వాగతించింది. అందరికీ సమానత్వంతో కూడిన సమాజాన్ని మన రాజ్యాంగం కల్పించిందని పేర్కొంది. మైనారిటీలను విదేశీయులుగా, దళితులను వర్ణ వ్యవస్థలో అట్టడుగున, స్త్రీలను పితస్వామ్యానికి సంబంధించిన వ్యక్తులుగా పరిగణించే ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం రాజ్యాంగ దష్టికి వ్యతిరేకమని చెబుతూ... దేశంలోని అనేక బిజెపి తరువాయి 2లో

## అంచనాలు నెరవేరేనా?



**లోక్‌సభలో నిర్మల బడ్జెట్ సమర్పణ నేడే**

**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టబోయే 2024 –25 ఆర్థిక సంవత్సర వార్షిక బడ్జెట్‌లో వివిధ వర్గాలకు చెందిన ప్రజల అంచనాలు నెరవేరుతాయా అన్నది ఉత్కంఠ రేపుతున్నది. కేంద్ర బడ్జెట్‌పై భారత్‌కు ఎన్నో అంచనాలు ఉన్నాయి. ఆర్థిక మంత్రి నుండి చాలా మంది ప్రజలు పన్ను మినహాయింపు ప్రకటనలను ఆశిస్తున్నారు. అయితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నడిపించే పిఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాలకు కేటాయింపులు పెరుగుతాయని నిపుణులు భావిస్తున్నారు. కాగా, బడ్జెట్ ముందు భారీ ఒడిదొడుకులు సోమవారం కొనసాగాయి. కాగా, వ్యవసాయ రంగంపై ఎలాంటి నిర్ణయాలు ఉంటాయన్నది కూడా ఆసక్తి రేపుతున్నది. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం తొలిసారి ఏర్పడిన పదేళ్ల కాలంలో వ్యవసాయ రంగం దెబ్బతిన్నది. 2016 ఫిబ్రవరి 28న ప్రధాని పార్లమెంట్ బడ్జెట్ సెషన్స్‌లో మాట్లాడుతూ 2022 నాటికి 'రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారస్సుల కంటే మరింత మెరుగ్గా రైతులను ఆదుకుంటామన్నారు. 2016 నాటికి రైతులకు నెలకు అందుతున్న ఆదాయం రూ. 8,058 నుండి 2022 నాటికి రూ. 22,610కు పెరిగేటట్లు ప్రతి సంవత్సరం రైతుల ఆదాయాన్ని 10.4 శాతం పెంచుతామని హామీ ఇచ్చారు. వివిధ కారణాలతో పంటలు నష్టపోతున్న రైతులను లాభదాయకమైన ఇన్సూరెన్స్ విధానం తెస్తామన్నారు. ధరల నియంత్రణ నిధిని ఏర్పాటు చేసి పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. మోదీ పాలించిన 2014–2023 మధ్య నేషనల్ క్రైమ్ రిపోర్టు ప్రకారం 1,00,474 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అంటే గత తొమ్మిది సంవత్సరాల్లో ప్రతి రోజు 30 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. బిజెపి పాలనా కాలంలో పంటల పెట్టుబడి ఖర్చులు భారీగా పెరగడం, గిట్టుబాటు ధరలు అందకపోవడం, బ్యాంకుల రుణపరపతి పెద్ద ఎత్తున తగ్గిపోవడం రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు. నిజానికి వ్యవసాయాన్ని కార్పొరేట్ వ్యవసాయంగా మార్చాలన్నది బిజెపి లక్ష్యం. అందువల్లనే 2020 నుండి వ్యవసాయాన్ని కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా రైతులు పోరుబాట పట్టారు. ఇప్పటికైనా వారికి న్యాయం జరుగుతుందా లేక, బిజెపి సర్కారు పూర్వ తరువాయి 2లో

రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు 03

## బీహార్‌కు ప్రత్యేక హోదా సాధ్యం కాదు

**లోక్‌సభలో స్పష్టతనిచ్చిన కేంద్ర ప్రభుత్వం**



**న్యూఢిల్లీ :** బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వడం సాధ్యం కాదని లోక్‌సభలో కేంద్రం స్పష్టం చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ సర్కార్‌లో భాగమైన జెడియు, బీహార్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలని డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలోనే బీహార్‌కు ప్రత్యేక హోదాపై జెడియు ఎంపి రాంప్రీత్ మండల్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ ఛౌదరీ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. బీహార్‌కు ప్రత్యేక హోదా తరువాయి 8లో

# గోదారి ఉగ్రరూపం







● భద్రాచలం వద్ద 50 అడుగులు దాటిన వరద ● 2వ ప్రమాద హెచ్చరిక జారీ ● 55 అడుగులకు చేరుకునే అవకాశం ● లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేసిన అధికారులు ● అధికారుల నిర్లక్ష్యంతోనే పెదవాగుకు గండి : పొంగులేటి

ప్రజాపక్షం/భద్రాచలం/ అశ్వారావుపేట /కాళేశ్వరం / వాజేడు

గోదావరి ఉగ్రరూపం దాలుస్తోంది. సోమవారం రాత్రి కడపటి వార్తలు అందే నాటికి భద్రాచలం వద్ద గోదావరి వరద 50 అడుగులకు చేరుకుంది. దీంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ 2వ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. గడిచిన ఆరు రోజులుగా ఎడ తెరిపిలేని వానలు పడుతుండటంతో ఉపనదులతో పాటు వాగులు, వంకలు పొగుతున్నాయి, తాలిపేరు నీరు గోదావరిలో కలవడంతో వరద తాకిడి మరింత పెరిగింది. క్రమేపీ పెరిగి 55 అడుగులకు చేరుకునే అవకాశం ఉందని కేంద్ర జల సంఘం తెలిపింది. లక్ష్మీ బ్యారేజీ, ఏటూరునాగారం, పేరూరు వద్ద గోదావరి పెరుగుతోంది. భద్రాచలం వద్ద 53 అడుగులు దాటితే మూడో ప్రమాదహెచ్చరికను జారి చేస్తారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఎస్‌పి, ఐటిడిఎ పిఓ నేతృత్వంలో అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధం తరువాయి 8లో

## నిషేధం ఎత్తివేతపై కాంగ్రెస్ ఫైర్

ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో పాల్గొనడం ప్రభుత్వ ఉద్యోగుల తటస్థ భావజాలానికి సవాలుగా మారుతోందని విమర్శ

**న్యూఢిల్లీ :** ప్రభుత్వ ఉద్యోగులు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో పాల్గొనడంపై ఉన్న నిషేధాన్ని తొలగిస్తూ కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో మండిపడింది. ఈ చర్య ప్రభుత్వ ఉద్యోగుల తటస్థ భావజాలానికి సవాలుగా మారుతుందని ఆరోపించింది. 1947లో జాతీయ జెండాను దేశం స్వీకరించిందని, అయితే ఆర్‌ఎస్‌ఎస్ మాత్రం త్రివర్ణ పతాకాన్ని వ్యతిరేకించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. 'మహాత్ముడి హత్య తర్వాత 1948 ఫిబ్రవరి 4న సర్దార్ వల్లభాయ్ తరువాయి 8లో

# పార్టీ అభ్యర్థిత్వం గెలుచుకుంటా దేశాధ్యక్షపదవి నాదే : కమల ధీమా



దేశాధ్యక్ష పదవికి పోటీ పడేందుకు డెమోక్రటిక్ పార్టీలో అభ్యర్థిత్వాన్ని తానే చేజిక్కించుకుంటానని భారత సంతతికి అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహ్యారిస్ ప్రకటించారు. దేశాధ్యక్ష పదవికి కూడా పోటీలో తానే గెలుస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బైడెన్ ఆకస్మిక ప్రకటన నేపథ్యంలో డెమోక్రటిక్ పార్టీలో కమలాహ్యారిస్‌కు భారీ ఎత్తున మద్దతు పెరుగుతూ ఉండగా అగ్రశ్రేణి, సీనియర్ నాయకత్వం మాత్రం మౌనం పాటించడం గమనించాల్సిన విషయంగా మారింది. గడచిన నెలరోజులుగా పార్టీలో అధ్యక్ష పదవి అభ్యర్థిత్వానికి కమలాహ్యారిస్‌పేరే అందరినోటా వినిపిస్తున్నది. ఐతే కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ ఆమెకు పార్టీలో ప్రధాన ప్రత్యర్థిగా నిలబడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రాలవారీగా జరిగిన ప్రైమరీల్లో బైడెన్ పూర్తిస్థాయిలో అధ్యక్ష అభ్యర్థిగా ఆమోదం పొందారు. ఆకస్మికంగా ఆయన వైదొలగడంతో పార్టీలో మళ్ళీ పోటీ అనివార్యమైంది.

**బైడెన్ తప్పుకోవడం ఆశ్చర్యం కాదు : రష్యా**

**మాస్కో :** జో బైడెన్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రెండోసారి పోటీ పడటం లేదని ప్రకటించడంలో పెద్ద ఆశ్చర్యం లేదని, ఇదేమీ పెద్ద ఆశ్చర్యపడే విషయం కాదని రష్యా అధికార ప్రతినిధి డ్మిత్రీ పెస్కోవ్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఆయనస్థానంలో బైడెన్ మద్దతు పొందిన ఆ దేశ ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ కూడా రష్యా-అమెరికాల మధ్య సంబంధాల వృద్ధికి పెద్దగా చేసిన కృషి ఏమీ లేదని కూడా ఆయన విమర్శించారు. పైగా అమెరికా రాజకీయాలు, ఆ దేశంలో రాజకీయ పరిణామాలు తమ దేశానికి అంతముఖ్యమైన విషయం ఏమీ కాదని కూడా ఆయన అన్నారు. ఉక్రేన్‌లో స్పెషల్ మిలటరీ ఆపరేషన్‌లో విజయం సాధించడమే తమకు కీలకమైన విషయమన్నారు.




# బైడెన్ వరస్ట్ ప్రెసిడెంట్ : ట్రంప్



పోటీ నుండి వైదొలగుతున్నట్లు బైడెన్ ప్రకటన చేశాక డోనాల్డ్ ట్రంప్ ఎన్‌బిసి న్యూస్‌తో మాట్లాడుతూ, తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బైడెన్ పాలనలో దేశం నాశనమైపోయిందని అన్నారు. "ఇప్పటివరకూ ఉన్న అమెరికా దేశ చరిత్రలో చూస్తే, బైడెన్ వరస్ట్ ప్రెసిడెంట్" అని ట్రంప్ విమర్శించారు. "అమెరికా చరిత్రలో ఇప్పటివరకూ దేశానికి ఇంత నష్టం, హాని చేసిన దేశాధ్యక్షుడు ఎవరూ లేరు, దేశంలోకి లక్షోపలక్షలుగా అక్రమ వలసలు పెరిగిపోయాయి, ఆయన వైదొలగుతున్నట్లు చేసిన ప్రకటనతో నేను ఆశ్చర్యపోలేదు, ఆయన ఎప్పుడూ ఈ పోటీలో ప్రథమస్థానంలో లేరు, అథమస్థానంలోనే ఉన్నారు" అని విమర్శించారు. రిపబ్లికన్‌పార్టీ తరఫున ఉపాధ్యక్ష పదవికి అభ్యర్థిగా ఎంపికైన జె.డి.వాన్స్ కూడా ఒక ప్రకటన చేస్తూ, బైడెన్ తక్షణమే దేశాధ్యక్ష పదవికి కూడా రాజీనామా చేయాలని కోరారు.

**అధ్యక్షుడుగా కూడా వైదొలగాలి**

దేశాధ్యక్ష పదవి నుండి కూడా జో బైడెన్ వైదొలగాలని అమెరికా హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ డిమాండ్ చేశారు. తాను రెండోసారి దేశాధ్యక్ష పదవికి పోటీ చేయడం లేదని బైడెన్ ప్రకటించిన వెంటనే మైక్ జాన్సన్ ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెడుతూ డోనాల్డ్ ట్రంప్ అభిప్రాయాలనే పరోక్షంగా వ్యక్తం చేశారు. ఈ దశలో డెమొక్రటిక్‌పార్టీ కమలా హ్యారిస్ అభ్యర్థిత్వంవల్ల పోటీలో ట్రంప్‌ను ఎదుర్కొని గెలిచే అవకాశాలు లేవని అన్నారు. దేశం సంక్లిష్టమైన పరిస్థితుల్లో ఉండగా, ఈ అసాధారణ సమయంలో బైడెన్ తక్షణం అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని అన్నారు. అదేవిధంగా రిపబ్లికన్‌పార్టీ కార్యకర్తలు నాయకులు కూడా దేశవ్యాప్తంగా జో బైడెన్ దేశాధ్యక్ష పదవి నుండి వైదొలగాలని డిమాండ్ చేస్తున్నారు.

# నెతన్యాహూకు ఇక గడ్డుకాలమే



**టెల్అవీవ్:** జో బైడెన్ రెండోసారి అధ్యక్ష పోటీ నుండి వైదొలగడంతో ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూకు కష్టకాలం ప్రారంభమైంది. ఈ దశలో ఆయన సోమవారం నుండి అమెరికాలో పర్యటన ప్రారంభించారు. జో బైడెన్ తప్ప ఎవరి మద్దతు లేని నెతన్యాహూ ఇన్నాళ్ళూ పూర్తిస్థాయిలో పాలస్తీనాపై అత్యంత క్రూరమైన యుద్ధం చేశారు. బైడెన్ విస్మయం కలిగించేలా చేసిన ఆకస్మిక ప్రకటనతో నెతన్యాహూకు చేతులు పడిపోయినట్లయింది. ఇప్పటికే ఆయనకు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఈదశలో ఆయన అమెరికా కాంగ్రెస్‌లో ప్రసంగించనున్నారు. ఒకవైపు పాలస్తీనాతో కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు ముమ్మరంగా సాగుతుండగా, మరోవైపు యుద్ధం యెమెన్, లెబనాన్‌లకు కూడా విస్తరించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. హౌతీ ఉగ్రవాదులు కూడా ప్రతీకారజ్వాలలో ఉన్నారు. బైడెన్ ప్రకటనతో నెతన్యాహూ ఏకాకి పడిపోయారు. ఆయన ఆచితూచి అమెరికా కాంగ్రెస్‌లో ప్రసంగించేందుకు సిద్ధమవుతున్నారు. ఐతే అమెరికా ప్రజలు తదుపరి అధ్యక్షుడిగా ఎవరిని ఎన్నుకున్నాగానీ పశ్చిమ ఆసియాలో ఇజ్రాయిల్ దేశం మాత్రమే అత్యంత కీలకమైన మిత్రపక్షంగా, భాగస్వామ్యపక్షంగా కొనసాగుతుందని నెతన్యాహూ ధీమా వ్యక్తం చేశారు. యుద్ధం జరుగుతున్న ఈ అనిశ్చిత పరిస్థితుల్లో అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు రెండూ కలిసే ముందుకు నడుస్తాయని తమ శత్రువులందరికీ తెలుసునని ఆయన అన్నారు.


**ఖాన్ యూనిస్‌లో 39మంది మృతి**

గాజా ఖాన్ యూనిస్‌లో ఇజ్రాయిల్ సైన్యం సోమవారంనాడు జరిపిన తాజా దాడుల్లో 39 మంది మరణించారు. పౌరులు ఆ ప్రాంతం ఖాళీ చేయాలని సైన్యం ఆదేశించిన కొద్దిసమయంలోనే గగనతలదాడులు మొదలయ్యాయి. కాగా ఖైదీలు, బందీలను పరస్పరం మార్పిడి చేసుకునే విషయంలో పాలస్తీనాతో చర్చలను గురువారం నాడు పునరుద్ధరిస్తామని, ఇందుకోసం నెగోషియేటర్లను పంపుతామని ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి నెతన్యాహూ ప్రకటించారు. పాలస్తీనాతో 2023 అక్టోబరు 7వ తేదీ నుండి ఇజ్రాయిల్‌కు తీవ్ర సమస్య మొదలైంది. ఆ నెలాఖరు నుండి పాలస్తీనాపై యుద్ధం ప్రారంభించిన తర్వాత ఆ ప్రాంతంలో ఈ యుద్ధం కొనసాగుతున్నది. ఇప్పటివరకూ 38,983 మంది అమాయకులైన పాలస్తీనా ప్రజలు ఈ యుద్ధంలో మరణించారు. కోటి 90 లక్షలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. లక్షలాదిఇళ్ళు నేలమట్టమయ్యాయి. 89,800 మంది తీవ్రంగా గాయపడ్డారు. 16,728 మంది పిల్లలు ఇప్పటివరకూ మరణించగా, మరో 21,000 మంది పిల్లలు జాడలేకుండాపోయారు. 162 మంది జర్నలిస్టులు, మరో 197 మంది ఐక్యరాజ్యసమితి సిబ్బంది, వేలాదిమంది నర్సులు, వైద్యులు ఈ యుద్ధంలో మరణించగా, ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ ప్రాంతంలో 54 మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయిల్ హతమార్చింది. ఇంకా 9,700 మంది ఖైదీలు ఇజ్రాయిల్ వద్ద ఉన్నారు.

# ఒలింపిక్స్‌కు పారిస్ సిద్ధం

**పారిస్ :** వంద సంవత్సరాల తర్వాత తిరిగి పారిస్‌లో జరుగుతున్న ఒలింపిక్స్ క్రీడోత్సవాలకు సర్వం సిద్ధమైందని ఫ్రాన్స్ ప్రభుత్వ నిర్వాహకులు ప్రకటించారు. ఇందుకోసం సీన్ నదిని పరిశుభ్రం చేశారు. సుమారు 40 వేల కోట్లతో ఈ క్రీడా సంబరాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 26వ తేదీన ఒలింపిక్ క్రీడోత్సవాలు పారిస్‌లో ప్రారంభం కానున్నాయి. "మేం సిద్ధం, తుది దశ సన్నాహాలు పూర్తయ్యాయి" అని పారిస్ ఒలింపిక్స్2024 ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు టోనీ ఎస్టాంగ్యూట్ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు. తుది దశ మార్పులు చేర్పులు కొనసాగుతున్నాయి, వేలాదిమంది అధికారులు, అథ్లెట్లు పారిస్‌కు తరలివస్తున్నారని ఆయన చెప్పారు. ఇక్కడి వాతావరణం ఎంతో మెరుగుపడిందని, సీన్ నదీ జలాలను పరిశుభ్రం చేశామని, స్విమ్మింగ్ సహా ఇందుకు సంబంధించిన వివిధ పోటీలకు ఈ నీటిని ఉపయోగిస్తామని ఆయన చెప్పారు. సీన్ నదీ నాణ్యతా ప్రమాణాలు ఎంతగానో మెరుగుపడ్డాయని, ఈ ఏర్పాట్లకోసం అనేక నెలలుగా ఎంతో కష్టపడ్డామని ఆయన చెప్పారు. ఓపెనింగ్ సెర్మనీలో సీన్ నది, నదీ తీరం ఎంతో ప్రముఖ పాత్ర నిర్వహించనున్నదని, పలు ఈతపోటీలు ఇక్కడ నిర్వహించనున్నామని, 7000 మంది డెలిగేట్లు పడవల్లో తిరుగుతారని చెప్పారు. ప్రధానమైన అథ్లెటిక్స్ స్టేడియంకు వెలుపల దూరంగా మొట్టమొదటిసారి ఈ సమ్మర్ ఒలింపిక్స్ ఈ నదీతీరంలో జరుగుతాయని, సుమారు 3,00,000 మంది ప్రేక్షకులు టిక్కెట్లు కొనుక్కుని ఈ నదీతీరంలో కూర్చుని ఈ ఉత్సవాన్ని తిలకించనున్నారని ఆయన చెప్పారు. సమీపంలోని అపార్ట్‌మెంట్ల నుండి మరో 2,00,000 మంది ప్రేక్షకులు కూడా ఈ ఓపెనింగ్ సెర్మనీని తిలకించనున్నారు. పారిస్ నగరం ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం ఇది మూడోసారి. 1900, 1924 లలో రెండుసార్లు ఒలింపిక్స్ నిర్వహించిన పారిస్ నగరం ఇప్పుడు వంద సంవత్సరాల తర్వాత 1924లో మూడోసారి ఆతిథ్యం ఇస్తున్నది. ఈ క్రీడోత్సవం ద్వారా పారిస్‌కు సుమారు 56వేల కోట్లరూపాయల మేరకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. ఈ పోటీల్లో క్రీడాకారులకు మొత్తం 2,629 పతకాలు ఇస్తారు.





# కోర్టుతీర్పుతో బంగ్లాదేశ్ విద్యార్థి ఉద్యమానికి తాత్కాలిక విరామం



**ఢాకా:** బంగ్లాదేశ్‌లో విద్యార్థులు తమ ఉద్యమానికి తాత్కాలిక విరామం ప్రకటించారు. దేశవ్యాప్తంగా మిలిటరీని రంగంలోకి దించి కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులతో కర్ఫ్యూను ప్రభుత్వం అమలు చేయడంతోపాటు రిజర్వేషన్లను 30 శాతం నుండి ఐదూ శాతానికి తగ్గిస్తూ బంగ్లాదేశ్ సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఇచ్చిన పూర్వరంగంలో విద్యార్థి నాయకులు 48గంటలపాటు రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమానికి తాత్కాలిక విరామం ప్రకటించారు. కాగా దేశంలో ప్రతిపక్ష నాయకులు సహా 500మంది విద్యార్థులను అరెస్టు చేసినట్లు బంగ్లాదేశ్‌ప్రభుత్వం ప్రకటించింది. వారంరోజులుపైగా దేశంలో ఉద్ధృతంగా కొనసాగిన హింసాత్మక ఉద్యమం కారణంగా 163మంది మరణించారు. వందలాదిమంది గాయపడ్డారు. వీరిలో పోలీసు అధికారులు కూడా ఉన్నారు. షేక్ హసీనా ప్రభుత్వంలో ఎన్నడూలేనిరీతిలో హింసరేగింది. సైన్యం దేశవ్యాప్తంగా గస్తీ తిరుగుతుండగా దేశంలో కర్ఫ్యూ కొనసాగుతున్నది.

# అరబ్ ఎమిరేట్స్‌లో 57మంది బంగ్లాదేశీయులకు శిక్ష

**అబూధాబీ :** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) ప్రభుత్వం 57 మంది బంగ్లాదేశీయులకు శిక్ష విధించింది. వీరిలో ముగ్గురు బంగ్లాదేశీయులకు యావజ్జీవకారాగార శిక్ష విధించగా మరో 54 మందిని దేశం వదిలివెళ్ళిపోవాలని ఆదేశించింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి మద్దతుగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఉన్న బంగ్లాదేశీయులు వందలాదిమంది వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలు జరిపారు. అల్లర్లకు పాల్పడ్డారు. దీంతో యుఎఇ ప్రభుత్వం వారిని అరెస్టు చేసి శిక్షలు విధించింది. ఇలాంటి చర్యలకు పాల్పడితే వీసాలు రద్దుచేస్తామనీ, నిషేధం విధిస్తామనీ ప్రభుత్వం హెచ్చరించింది. దీంతో దుబాయ్‌లో ఉన్న బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేస్తూ, అరబ్ ఎమిరేట్స్‌లో ఉన్న బంగ్లాదేశీయులు స్థానిక చట్టాలను గౌరవించాలని, అల్లర్లకు పాల్పడి జైలు పాలు కావొద్దని విజ్ఞప్తి చేసింది. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న అల్లర్లకు సంబంధించి ఏ విధమైన వీడియోలుగానీ, ఫొటోలుగానీ షేర్ చేయవద్దని, వదంతులను ప్రచారం చేయవద్దని కోరింది.

## అసెంబ్లీ సమావేశాలు(మొదటి పేజీ తరువాయి)

సమావేశాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. మొదటిరోజు అసెంబ్లీలో కంటోన్‌మెంట్ నియోజకవర్గం దివంగత ఎంఎల్‌ఎ లాస్యనందితకు సంతాపం తెలియజేస్తారు. 25న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో రాష్ట్రానికి కేటాయించే గ్రాంట్లు, ఇతర నిధులను పరిశీలించి, రాష్ట్ర బడ్జెట్‌కు తుదిరూపం ఇవ్వనున్నారు.25న అసెంబ్లీ కమిటీ హాల్‌లో కేబినెట్ సమావేశం నిర్వహించి, 2024–25 పూర్తిస్థాయి బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలుపుతుందని సమాచారం. నాలుగు నెలల కోసం ఫిబ్రవరి నెలలో అసెంబ్లీ ఆమోదించిన రూ.2.75 లక్షల కోట్ల ఓటాన్ బడ్జెట్ ఈనెలాఖరుతో ముగియనుంది. కాగా పూర్తిస్థాయిబడ్జెట్‌ను రూ.2.90 లక్షల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు సమాచారం. బడ్జెట్‌తో పాటు ధరణి, రైతు భరోసా, స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు, జాబ్ క్యాలెండర్, సంక్షేమ పథకాలు, తెలంగాణ తల్లి విగ్రహం, ప్రభుత్వం చిహ్నం తదితర అంశాలపై అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## వేతనాల పెంపునకు ఓకే

(మొదటి పేజీ తరువాయి)

మృత్యుంజయం ఆధ్వర్యంలో గెస్ట్ లెక్చరర్ల సంఘం ప్రతినిధులు సోమవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సచివాలయంలో కలిసి తమ సమస్యలను విన్నవించి వినతిపత్రం అందజేశారు. గెస్ట్ లెక్చరర్ల వేతనాన్ని ఇప్పుడున్న రూ. 28 వేల నుంచి రూ.42 వేలకు పెంచుతామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీకి శ్రీధర్ బాబు సూచించారు. ప్రతిపాదనల ఫైల్‌పై సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. రెగ్యులర్ లెక్చరర్ల నియామక ప్రక్రియ జరుగుతున్నందున వారి నియామకం తర్వాత గెస్ట్‌లెక్చరర్లను తొలగించకుండా సూపర్ న్యూమరరీ పోస్టులు సృష్టించే విషయం పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## తీర్పు హర్షణీయం (మొదటి పేజీ తరువాయి)

పాలిత రాష్ట్రప్రభుత్వాలు రాజ్యాంగాన్ని కాపాడే బదులు ఈ భావజాలాన్ని మరింత ముందుకు తీసుకువెళుతున్నాయని దుయ్యబట్టింది. సిపిఐ ఇంతకుముందు చెప్పినట్లుగానే ఈ ఉత్తర్వులు ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి అనుగుణంగా మైనారిటీలు, దళితులను వేరుచేయడానికి, మినహాయించే ప్రయత్నం. ఆర్‌ఎస్‌ఎస్‌బీజేపీ రాజ్యాంగానికి కట్టుబడి తమ మతతత్వాన్ని, మనువాదాన్ని విడనాడాలి. విభజనకు ఆజ్యం పోసే ప్రయత్నాలను ప్రజలు ఓడిస్తారన్న సంగతి గుర్తెరగాలని సిపిఐ పేర్కొంది.

## పేర్ల ప్రదర్శనపై స్టే(మొదటి పేజీ తరువాయి)

చేయడం సముచితమని తాము భావిస్తున్నామని, దుకాణదారులు ఆహార పదార్థాలను షాప్ బయట ప్రదర్శించాలరి ధర్మాసనం పేర్కొంది. కానీ యజమానులు, సిబ్బంది పేర్లు ప్రదర్శించాల్సిందిగా బలవంతం చేయకూడదని ఆదేశించింది. ప్రభుత్వాల నిర్ణయానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ సర్కార్‌లు సమాధానం చెప్పాలని స్పష్టంచేసింది. ఏటా శ్రావణమాసంలో చేపట్టే కావడియాత్రలో భాగంగా శివభక్తులు నెల రోజులపాటు గంగానది జలాలను కావిళ్లతో సేకరించి స్వస్థలాలకు తరలిస్తారు. ఈ ఏడాది యాత్ర సోమవారం ప్రారంభమైంది. దుకాణాల యజమానులు తమ పేర్లు ప్రదర్శించాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు జారీ చేసిన ఆదేశాలు వివాదాస్పదమయ్యాయి. ఈనిర్ణయాన్ని ప్రతిపక్షాలు మైనారిటీలపై జరుగుతున్న దాడిగా అభివర్ణిస్తున్నాయి. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ కన్వర్ యాత్రలు దశాబ్దాలుగా జరుగుతున్నాయని, ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు సహా అన్నిమతాల ప్రజలు కన్వర్ యాత్రలో వెళ్తున్న వారికి సాయం చేస్తున్నారని సింఘ్వీ చెప్పారు. హిందువులు నడిపే వెజ్ రెస్టారెంట్లు చాలాఉన్నాయని, వాటిలో ముస్లిం ఉద్యోగులు ఉండవచ్చునని, ఆ ఆహారం ముస్లింలు లేదా దళితులు ముట్టుకున్నందున అక్కడికి వెళ్లి తినబోమని చెప్పగలరా అని సింఘ్వీ ప్రశ్నించారు.

## అంచనాలు నెరవేరేనా?

(మొదటి పేజీ తరువాయి)

విధానాలనే పునరావృతం చేస్తుందా అన్నది చూడాలి. రైతుల మాదరిగానే ఇబ్బంది పడుతున్న వారిలో నిరుద్యోగులను ప్రముఖంగా పేర్కోవాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గడంతో, లక్షలాది మంది నిరుద్యోగులుగా మారుతున్నారు. బిజెపి అధికారానికి రాక ముందు ఉన్న సమాచారం ప్రకారం 2012లో నిరుద్యోగం 2.1శాతం. అది 2018లో నేషనల్ సర్వే సంస్థ సమాచారం ప్రకారం 6.1శాతానికి చేరింది. దేశ కార్మిక శక్తి సర్వేల ప్రకారం అంతకు ముందు 45 సంవత్సరాలతో పోలిస్తే అది అధికం. 15–24 సంవత్సరాల యువతలో నిరుద్యోగం ఎంత అన్నది ప్రధానంగా చూడాలి. స్టాటిస్టా సంస్థ విశ్లేషణ ప్రకారం 2014లో మోడీ అధికారానికి వచ్చినప్పుడు 22.4 శాతం మందికి ఉపాధి లేదు. మోడీ అధికారానికి వచ్చాక 2022 నాటికి 23.22 శాతానికి పెరిగింది. తొమ్మిది సంవత్సరాల సగటు 24.74 శాతం ఉంది. మాక్రోట్రెండ్స్ సమాచారం ప్రకారం 1524 ఏండ్ల వయస్సులోని యువత కార్మిక శక్తిలో 2014లో 31.64 శాతం ఉండగా, మోడీ ఏలుబడిలో 2023లో 28.04 శాతానికి తగ్గింది. విద్యావంతులు పెరిగిన కొద్దీ యువతలో నిరుద్యోగ శాతం కూడా పెరుగుతున్నదనే అంశాన్ని ఎందుకు మూసిపెడుతున్నట్లు? నరేంద్ర మోడీ గొప్పగా చెప్పుకొనే నైపుణ్యం తీరు ఎలా ఉంది. 2021 భారత నైపుణ్య నివేదిక ప్రకారం దాదాపు సగం మంది డిగ్రీ కలిగిన వారు నిరుద్యోగులు. మన దేశంలో 2030 వరకు ఉపాధిని కోరుకునే వారి సంఖ్య ఏటేటా గణనీయంగా పెరగనుందని వర్తమాన ధోరణి వెల్లడిస్తోంది. అంటే నిరుద్యోగమూ పెరగనుంది. కార్మికశక్తిలో మొత్తంగా, ప్రత్యేకించి మహిళల శాతం పెరగటం లేదు. ఎందుకు అన్నది సమస్య. అధికారానికి వచ్చిన తొలి రోజుల్లో విదేశాలు తిరిగి పెద్ద మొత్తంలో విదేశీ పెట్టుబడులు తెచ్చినట్లు నరేంద్ర మోడీ ఘనంగా చెబుతున్నారు. కాని పది సంవత్సరాల తరువాత జనానికి అందినవాటి ఫలితాలేమిటో చెప్పరు. తమ వికసిత భారత్ నినాదంతో త్వరలో ఆర్థిక వృద్ధి చైనా, అమెరికాలను మించిపోతామని చెబుతున్నారు. ఎంతగా చెట్టపట్టాలేసుకొని తిరుగుతున్నప్పటికీ మన దేశంలో పెట్టుబడి వాతావరణం వ్యాపారం చేసేందుకు పెద్ద సవాలుగా ఉందని 2022నివేదికలో అమెరికా చెప్పింది. రక్షణాత్మక చర్యలు, భారతీయ ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయికి చేరలేకపోవటం వంటి కారణాలను దానిలో పేర్కొన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థిక స్వేచ్ఛ సూచిక 2023 నివేదిక ప్రకారం 131వ స్థానంలో మన దేశం ఉంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని 39 దేశాల్లో 27వ స్థానంలో ఉంది. బడ్జెట్‌లో ఉపాధిపై నిర్మల ఏవైనా శుభవార్త చెప్తారని నిరుద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## 6.57% వృద్ధిరేటు (మొదటి పేజీ తరువాయి)

ఆకాంక్షలు కలిగిన దేశానికి 'మార్పు' మాత్రమే స్థిరంగా ఉంటుందని' ఈ సర్వే చెప్పింది. వాణిజ్యం, పెట్టుబడులు, వాతావరణం వంటి కీలకమైన ప్రపంచ సమస్యలపై ఒప్పందాలు చేసుకోవడం కష్టంగా మారింది. 2022 నుంచి ప్రైవేటు రంగం పెట్టుబడులు పెడుతున్నప్పటి నుంచి కొన్నేళ్లుగా ప్రభుత్వ పెట్టుబడులు మూలధనాన్ని కొనసాగించాయని ఈ సర్వే స్పష్టం చేసింది. కొన్ని నిర్దిష్ట ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం రేటు పెరిగినప్పటికీ, ప్రధాన ద్రవ్యోల్బణం రేటు చాలావరకు నియంత్రణలో ఉంది. 2023 కంటే 2024లో వాణిజ్యలోటు తక్కువగా ఉంది. జీడీపీలో కరెంట్ ఖాతా లోటు దాదాపు 0.7 శాతంగా ఉంది. ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో కరెంట్ ఖాతా మిగులును నమోదు చేసింది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఆర్థిక సర్వే పేర్కొంది.

## ఆర్థిక సర్వే వాస్తవ విరుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

నిరూపితమైంది. ఆర్థికసర్వే అంచనాలు క్షేత్రస్థాయి పరిస్థితులకు ఏమాత్రం అనుగుణంగా లేవని సీపీఐ విమర్శించింది. ఉపాధి కల్పన, పెరుగుతున్న ధరలు, పెరుగుతున్న విదేశీ అప్పులు, రూపాయి విలువ పతనం వంటి ముఖ్యమైన అంశాలకు సంబంధించి మోదీ సర్కారు వాదనలకు విరుద్ధంగా వాస్తవాలున్నాయి. ఈ ఆర్థిక సర్వే ఉద్యోగాల కల్పన బాధ్యతను ప్రయివేటు రంగంపై ఉంచింది. అంటే దీని అర్థం భవిష్యత్తులో ప్రైవేటీకరణ మరింత ఉధృతం కానుంది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ పాలనలో కార్పొరేట్ రంగం లాభాల్లో దూసుకుపోతోందన్న ఆర్థిక సర్వే... ఉపాధి కల్పన, సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణపై మౌనంగా ఉంది. పెరిగిన ఆహార ద్రవ్యోల్బణం దేశంలోని పేద ప్రజల జేబుకు చిల్లులు పెడుతోంది. కార్పొరేట్ లాభాలు నాలుగు రెట్లు పెరగడం ప్రభుత్వ ప్రాధాన్యతలను ఎత్తి చూపుతోంది. బీజేపీ ప్రభుత్వ 'వికసిత్ భారత్' ఆలోచన కేవలం కార్పొరేట్ల కోసమేనని ఆర్థిక సర్వే స్పష్టం చేస్తోందని సీపీఐ విమర్శించింది.

## రూ.10 వేల కోట్లు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)

నగరంలోని మురికి నీరు అంతా మూసీలో చేరుతోందని, దానిని శుద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీలో చేరే మురికి నీటిని శుద్ధి చేయడం, వరద నీటి కాల్వల నిర్మాణం, స్థాయి పెంపు, మూసీ సుందరీకరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద దక్కన్ పీఠభూమిలోని నదుల పరిరక్షణ, అభివృద్ధికి కేంద్రం యోచిస్తున్నందున మూసీలో కలిసే మురికి నీటి శుద్ధి పనులకు రూ.4 వేల కోట్లు కేటాయించాలని కోరారు. గోదావరి జలాలను ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లలో నింపేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులకు రూ.6 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు చెరువులను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్ నీటి ఇబ్బందులు తీరడంతో పాటు మూసీ నది పునరుజ్జీవనానికి తోడ్పడుతుందని ముఖ్యమంత్రి వివరించారు.

**జల్ జీవన్ మిషన్ కింద రూ.16,100 కోట్లు ఇవ్వండి**

జల్ జీవన్ మిషన్ కింద తెలంగాణకు నిధులు విడుదల చేయాలని జల్ శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2019 లెక్కల ప్రకారం జల్‌జీవన్ మిషన్ కింద రాష్ట్రంలో 77.60 శాతం ఇళ్లకు నల్లా నీరు అందుతోందని, ఇటీవల తాము చేపట్టిన సర్వేలో 7.85 లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్ లేదని తేలిందని సిఎం వివరించారు. ఆ ఇళ్లతో పాటు పిఎంఎవై (అర్బన్), (రూరల్) కింద చేపట్టే ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని, ఇందుకు మొత్తంగా రూ.16,100 కోట్లు అవసరమవుతాయని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. 2019లో జల్‌జీవన్ మిషన్ ప్రారంభించినా నేటి వరకు రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదని, ఈ ఏడాది నుంచి నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు.

**రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా**

తెలంగాణలో రూ.500కే గ్యాస్ సరఫరాకు సంబంధించిన సబ్సిడీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసి) చెల్లించే సదుపాయాన్ని కల్పించాలని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి పూరీని పార్లమెంట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా తమ ప్రభుత్వం రూ.500 లకే గ్యాస్ సిలిండర్ సరఫరా కోసం తాము ముందుగానే సబ్సిడీ చెల్లిస్తామని, లబ్ధిదారులకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయాలని గ్యాస్ ఏజెన్సీలను గతంలోనే కోరినా సానుకూలత వ్యక్తం కాలేదన్నారు. ప్రస్తుతం వినియోగదారులు సిలెండర్‌కు పూర్తిగా డబ్బులు చెల్లించిన తర్వాత సబ్సిడీ అందుతుండడం ఇబ్బందికరంగా ఉందన్నారు. గ్యాస్ సిలిండర్లకు చెందిన సబ్సిడీని ముందుగానే ఓఎంఓలకు చెల్లించేందుకు అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే వినియోగదారులు రూ.500 చెల్లించి సిలిండర్ తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ముందుగానే రాయితీని తాము ఓఎంసిలకు చెల్లిస్తున్నందున ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. అలా వీలుకానట్లయితే వినియోగదారులకు తమ ప్రభుత్వం చెల్లించే సబ్సిడీని 48 గంటల్లోపు అందేలా చూడాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

**పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి**

ధాన్యం సేకరణ, బియ్యం సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నుంచి రావల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. 2014–15 ఖరీఫ్ కాలంలో అదనపు లెవీ సేకరణకు సంబంధించి రూ.1468.94 కోట్ల రాయితీని పెండింగ్‌లో పెట్టారని, బకాయిపడిన ఆ మొత్తాన్ని విడుదల చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రధానమంత్రి 'గరీబ్ కళ్యాణ్ యోజన' కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన 89,987.730 మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకుని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రి పూరీని సిఎం కోరారు. అలాగే 2021 మే నుంచి 2022 మార్చి వరకు నాన్ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎ) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు.

## పరీక్షల వ్యవస్థలోనే పెద్ద సమస్య

(మొదటి పేజీ తరువాయి)

తనను తాను మినహాయించుకుని అందరినీ నిందించారని అన్నారు. అసలిక్కడ ఏమి జరుగుతోందో దాని మౌలిక సూత్రాలను కూడా ఆయన అర్థం చేసుకున్నట్టు తనకు అనిపించడం లేదన్నారు. పశ్నాపత్రాల లీకేజీ వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, దేశంలో పరీక్షల వ్యవహారం మొత్తం ఒక 'ఫ్రాడ్‌గా మారిందన్నారు. డబ్బున్నోళ్లు విద్యావ్యవస్థను కొనేస్తున్నారని లక్షలాది మంది ప్రజలు నమ్ముతున్నారని, విపక్షాల అభిప్రాయం కూడా ఇదేనని స్పష్టం చేశారు. ఇది వ్యవస్థాగత సమస్య అని, వ్యవస్థాగత స్థాయిలో ఈ సమస్యను పరిష్కరించడానికి సరిగ్గా ఏమి చేస్తున్నారని, ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నలకు సమాధానమిచ్చిన మంత్రి ప్రధాన్‌ను రాహుల్ ప్రశ్నించారు. అయితే పరీక్షా విధానాన్ని చెత్తగా అభివర్ణించడం దురదృష్టకరమని మంత్రి ప్రధాన్ పేర్కొన్నారు. ఏడేళ్లలో 70 పేపర్ లీకేజీలు జరిగాయని కాంగ్రెస్ సభ్యుడు మాణికం ఠాగూర్ పేర్కొనడంపై ప్రధాన్ స్పందిస్తూ, గత ఏడేళ్లలో పేపర్ లీకేజీలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవన్నారు. ఎన్‌టిఎ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు 240కి పైగా పరీక్షలు నిర్వహించామని, ఐదు కోట్ల మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, 4.5 కోట్ల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని మంత్రి తెలిపారు. పరీక్ష పేపర్ లీకేజీ సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యల గురించి ఠాగూర్ పేర్కొంటూ మంత్రి రాజీనామా చేస్తారా అని నిలదీశారు. ప్రధాన్ స్పందిస్తూ, తమ ప్రభుత్వం దానికి సమష్టిగా జవాబుదారీగా ఉంటుందన్నారు. తాము ఏమీ దాచలేదని, ప్రతి ఒక్కటీ రికార్డు అయిందన్నారు. ఈఅంశంపై నిర్మాణాత్మక చర్చలు జరగాలని స్పీకర్ ఉద్ఘాటించారు. దేశంలోని అన్ని పరీక్షల గురించి ప్రశ్నలు తలెత్తితే, అది భారతీయ విద్యా వ్యవస్థ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవగాహనపై ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఎగ్జామ్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సిబిఐ విచారణ జరుపుతుండగా, సుప్రీంకోర్టు కూడా ఈ అంశాన్ని పరిశీలిస్తోంది. మెరుగైన వ్యవస్థను అభివృద్ధి చేసేలా చూడాలని...అన్ని పరీక్షలపై ప్రశ్నలు వేయడం సరికాదన్నారు. కాగా, ఈ అంశంపై రాహుల్ మరోసారి మాట్లాడాలని భావించినా అందుకు అనుమతించలేదు. దీంతో రాహుల్‌తోపాటు టిఎంసి, డిఎంకె సహా దాదాపు మొత్తం ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. ఇదిలాఉండగా, సభలో కాంగ్రెస్ ఉపనేత గౌరవ్ గొగోయ్ ప్రధాన్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు అఖిలేష్ యాదవ్ కూడా పరీక్ష పేపర్ లీక్‌లపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ అంశంపై ప్రభుత్వం రికార్డు సృష్టిస్తుందని పేర్కొన్నారు. 'పేపర్ లీకేజీలపై ఈ ప్రభుత్వం రికార్డు సృష్టించనుంది. ఎక్కువ మంది విద్యార్థులు బాగా రాణించిన కేంద్రాల జాబితాను ఎన్‌టిఎ ప్రచురించాలి.. ప్రత్యేక కేంద్రాల విద్యార్థులు ఇతరుల కంటే మెరుగ్గా రాణించడం ఎలా సాధ్యమవుతుందని యాదవ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంపి హిబీ ఈడెన్ నీట్ అంశాన్ని 'అతిపెద్ద కుంభకోణం'గా అభివర్ణించారు. పేపర్‌లీకేజీ, అవకవతకలపై ఎన్‌టిఎ తీవ్రఆరోపణలు ఎదుర్కొందని, ముఖ్యంగా హర్యానాలోని ఒకే పరీక్షా కేంద్రం నుండి ఆరుగురితో సహా 67 మంది టాప్‌ర్యాంకింగ్ అభ్యర్థులు 99.99 పర్సంటైల్ సాధించారని, ఈ కేంద్రాలు ఎవరివిఇ ఎర్నాకులం ఎంపి ప్రశ్నించారు. గుజరాత్‌లో ఈ పాఠశాలలను నిర్వహిస్తున్న సంస్థపై గుజరాత్ హైకోర్టు రూ. 35 లక్షల జరిమానా విధించినప్పటికీ, గోద్రాలోని పాఠశాలను పరీక్షా కేంద్రంగా ఎన్‌టిఎ ఎంపిక చేసిందని, ఈ పరీక్షలకు విశ్వసనీయత ఉందా అని ప్రశ్నిస్తూ గుజరాత్ పాఠశాలలు, హర్యానా పాఠశాలలు అన్నీ పరిశీలనలో ఉన్నాయన్నారు. నీట్‌పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) విచారణ జరిపించాలని రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ ఎంపి ఎన్‌కె ప్రేమచంద్రన్ డిమాండ్ చేశారు. కాగా, ఈ నెల 19న మరణించిన వియత్నాం అధికార కమ్యూనిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్‌గుయెన్ ఫుత్రాంగ్‌కు సభ నివాళులు అర్పించింది.

# జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

* ముందస్తు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయండి
* ఎటువంటి అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు
* అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయండి

**టెలీకాన్ఫరెన్స్‌లో సిఎస్ శాంతికుమారి**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశమున్నదని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. అన్ని జిల్లాల్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, ఏదైనా అత్యవసర సహాయం అవసరమైతే ఏ సమయం లోనైనా తక్షణమే సంప్రదించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఎటువంటి అలసత్యం ప్రదర్శించినట్టు తమ దృష్టికి వచ్చినా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



జిల్లాల వారీగా వరదలు, వర్షాల ప్రభావంపైన ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్‌పిలతో సోమవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో గత వారం రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ముఖ్యమంత్రి నిరంతరం సమీక్షిస్తున్నారని, జిల్లాల్లో ఏవిధమైన ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ముందుగానే, పునరావాస కేంద్రాల ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలని, పోలీస్, నీటిపారుదల, పంచాయతీరాజ్, అగ్నిమాపక శాఖ, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ తదితర శాఖలతో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. ఇప్పటికే, ముందస్తు జాగ్రత్త లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో ఎన్‌డిఆర్‌ఎఫ్ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలు, చెరువు కట్టలు తదితర ప్రాంతాల వద్ద జాగ్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. పారే వాగులను ఎవ్వరూ దాటకుండా ఆయా ప్రాంతాలలో తగు బందోబస్తును ఏర్పాటు చేయాలని తెలిపారు.

డిజిపి జితేందర్ మాట్లాడుతూ, రాష్ట్రం లోని పోలీస్ కమిషనర్లు, ఎస్‌పిలు జిల్లా కలెక్టర్లతో తోపాటు ఇతర ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు. ఇప్పటివరకు ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని, పోలీస్ అధికారులందరూ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా మాట్లాడుతూ, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో మూడు రోజుల పాటు ఒక మోస్తరు నుండి, భారీ వర్షాలతో పాటు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు కురిసే అవకాశముందని తెలిపారు. భద్రాచలం వద్ద ఇప్పటికే రెండవ ప్రమాద హెచ్చరిక ను ప్రకటించామని, 53 అడుగులకు చేరితే మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నట్టు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ వివరించారు. ఇప్పటికే జిల్లాల్లో దెబ్బతిన్న నివాస గృహాలు, ఇతర నష్టాలపై ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక సమర్పిస్తున్నామన్నారు. జిల్లాలో ఏవిధమైన అనుకోని సంఘటలు ఎదురైతే, ఎదుర్కోవడానికి ఎన్‌డిఆర్‌ఎఫ్,ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని వివరించారు. అన్ని మండలాలలో మండలాల వారీగా అధికారుల బృందాలను ఏర్పాటు చేసి, అప్రమత్తంగా ఉన్నామని ములుగు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతీ గ్రామంలో ప్రత్యేకంగా ఒక సమాచార అధికారిని గుర్తించి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. దాదాపు వంద కిలోమీటర్ల విస్తీర్ణంలో ములుగు జిల్లాలో గోదావరి పరీవాహక ప్రాంతం ఉన్నదని, 77 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి, ముందస్తు జాగ్రత్తలను చేపట్టామని వివరించారు. క్షేత్రస్థాయి అధికారులంతా అందుబాటులో ఉండి పరిస్థితికనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టాలని, వీలైనంత వేగంగా స్పందించాలన్నారు. కాగా కలెక్టర్లు, సిపిలు, ఎస్‌పిలు, నీటిపారుదల, విద్యుత్, జిహెచ్‌ఎంసి అధికారులు తీసుకుంటున్న చర్యలను సిఎస్‌కు వివరించారు.

## ఎసిబికి చిక్కిన మున్సిపల్ కమిషనర్

**ప్రజాపక్షం/దమ్మాయిగూడ:** ఏసిబి వలలో మరో అవినీతి తిమింగలం చిక్కింది.మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళితే దమ్మాయిగూడ పరిధిలోని ఆహ్మద్‌గూడలోని కోర్టు కేసు వివాద ఉన్న స్థలంలో ప్రహరీని నిర్మిస్తున్నారని దాన్ని కూల్చివేయాలని సుదర్శన్ అనే వ్యక్తి మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్యను కోరడం జరిగిందని దాని కోసం 60 వేల రూపాయల డిమాండ్ చేశారని దానిలో 50 వేలు ఇచ్చేందుకు ఒప్పుకుని 20 వేల రూపాయలు ఇంతకు ముందే ఇచ్చారని మిగతా 30 వేల రూపాయలు సోమవారం ఇస్తుండగా ఏసిబి అధికారులు పట్టుకుని అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తున్నామని తెలిపారు.ఏసిబి అధికారులు మున్సిపల్ కార్యాలయంలో సోదాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.






## వైభోవోపేతంగా ముగిసిన మహంకాళి బోనాల ఉత్సవాలు

ఈ ఏడాది అన్ని రంగాల్లో సమృద్దే : భవిష్యవాణిలో మాతంగి స్వర్ణలత

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు సోమవారం వైభవోపేతంగా సోమవారం ముగిశాయి. బోనాల ఉత్సవాల భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు భక్తి శ్రద్దలతో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోగా, జాతరలో భాగంగా సోమవారం మహాకాళి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో రంగం (భవిష్యవాణి) కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తిలకించేందుకు భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ రంగం కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు తదితరులు హాజరయ్యారు.

**ఈ ఏడాది ప్రతిరంగంలో సమృద్దే : మాతంగి స్వర్ణలత**

రంగంలో భాగంగా మాతంగి స్వర్ణలత పచ్చి కుండపై నిలబడి శివమెత్తి భవిష్యవాణి చెప్పారు. ఈ ఏడాది తెలంగాణలో పాడి పంటలు బాగా పండతాయని, వర్షాలు సైతం విస్తారంగా కురుస్తాయని, ప్రతిరంగంలో సమృద్ధే ఉంటుందని భవిష్యవాణిలో తెలిపారు.మట్టి కుండలో బోనం అయినా.. బంగారు బోనం అయినా తనకు సమ్మతమేనని, ఈ ఏడాదిభక్తులు చేసిన పూజల పట్ల తాను సంతోషంగా ఉన్నానని అమ్మవారు తెలిపారు. అమ్మగా చెబుతున్నా ఎలాంటి అనుమాలు పెట్టుకోద్దని, ఎలాంటి ఆపద రానివ్వబోనన్నారు. ప్రజలకు, పశుపక్ష్యాదులకు ఎటువంటి వ్యాధులు, బాధలురాకుండా చూసుకుంటానని భవష్యవాణి ద్వారా వెల్లడించారు.

**కన్నుల పండువగా జాతర :**

రంగం కార్యక్రమం అనంతరం మహాంకాళి అమ్మవారి జాతర ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. జాతరకు భక్తులు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా వివిధ కాలనీలు ,బస్తీల నుంచి భక్తులు బ్యాండ్ చప్పుళ్లతో తొట్టెల, ఫలహారపు బండ్ల ఊరేగింపులతో తరలివచ్చిన భక్తులు అమ్మవారికి తొట్టెల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు , శివసత్తుల నృత్యాలతో అమ్మవారి ఆలయ పరిసరాలు మారుమోగాయి. సాయంత్రం మహంకాళి అమ్మవారిని అంబారీపై పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్ని అమ్మవారికి అడుగడుగున పూజలు నిర్వహించారు.

## రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు

### కొత్త ఉత్తర్వులు జారీ చేయాలి : హరీశ్‌రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రం లో గందర గోళ పరిస్థితులు నెలకొన్నాయని, కనీసం రోజూ వారీ సమస్యలను కూడా ప్రభుత్వం తీర్చడం లేదని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. విద్యుత్ శాఖ తీవ్ర సంక్షోభంలో ఉన్నదని, కరెంటు కోతలకు విచిత్ర కారణాలు చెబుతున్నారన్నారు. బిఆర్‌ఎస్‌ఎల్‌పి కార్యాలయంలో జర్నలిస్టులతో సోమవారం హరీశ్‌రావు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తమ అధ్యయనం ప్రకారం అర్హులైన వారిలో కేవలం 30 నుంచి 40 శాతం మందికి రుణమాఫీ కాలేదన్నారు. పిఎం కిసాన్ యోజనలో 18 ఏళ్లు దాటిన వారిని యాజమానితో సంబంధం లేకుండా లబ్ధిదారునిగా పరిగణిస్తారని, రుణమాఫీలో అలా చేయడం లేదని, ప్రభుత్వం రైతులను గుర్తించాలి తప్ప, కుటుంబంతో పని ఏమిటని ప్రశ్నించారు. రేషన్ కార్డు నిబంధన లేదని ఉత్తగా చెబితే కూదరబోదని, కొత్త ఉత్తర్వులు జారీ చేయాలని, పిఎం కిసాన్ నిబంధన పెట్టవద్దని ప్రభుత్వానికి సూచించారు.రాష్ట్రంలో దాదాపు లక్ష చెక్కుల వరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు..

## నూతన న్యాయ చట్టాలపై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయండి : కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశంలో అమలులోనికి వచ్చిన నూతన న్యాయ చట్టాలపైన రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి వెల్లడించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు డిమాండ్ చేశారు. ఈ చట్టాలలో ఉన్న నియంతృత్వ పూరిత సెక్షన్లను సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలని, అలాగే ప్రస్తుత శాసనసభ సమావేశాల్లోనే తెలంగాణ రాష్ట్రం తరపున ఒక తీర్మానాన్ని కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి సోమవారం బహిరంగ లేఖ రాశారు. నూతన న్యాయ చట్టాలపైన విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉన్నదని, దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని స్పష్టం చేయాలన్నారు. ప్రజా ఉద్యమాలకు దశాబ్దాలుగా కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న తెలంగాణ గడ్డపైన నిరంకుశ నియంతృత్వ నూతన క్రిమినల్ చట్టాలను ఇక్కడ యధాతథంగా అమలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమా?, లేదా తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా సవరణలు తీసుకొస్తారా?, అనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో స్పష్టం చేయాలని,ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ప్రకటించాలన్నారు. వివిధ వర్గాల నుంచి కొత్త న్యాయ చట్టాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని, ఈ చట్టాలలో ఉన్న పలు నిబంధనలు, సెక్షన్లు ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా, వ్యక్తి స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని పేర్కొన్నారు. నూతన చట్టాల్లోని అనేక సెక్షన్లతో రాష్ట్రంలో పోలీస్ రాజ్యాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉన్నదన్నారు.

## మధ్యాహ్న భోజనం వంట కార్మికుల పొట్ట కొట్టొద్దు

అసెంబ్లీలో ఈ అంశం లేవనెత్తాలని అసెంబ్లీ సిపిఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావును కోరిన ఎఐటియుసి నేతలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్ర స్వచ్ఛంద సంస్థకు ఇస్తే రంగారెడ్డి జిల్లాలో వందలాది మంది కార్మిక కుటుంబాలు రోడ్డుపాలవుతాయని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్‌పావని పేర్కొన్నారు. ఈ నెల 23 నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలలో ఈ సమస్యను లేవనెత్తాలని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డితో కలిసి ప్రేమ్‌పావని హిమాయత్‌నగర్‌లోని రాష్ట్ర ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ అసెంబ్లీ పక్షనేత కామ్రేడ్ కూనంనేని సాంబశివరావును కలిసి విన్నవించారు. రంగారెడ్డి జిల్లాలో మధ్యాహ్న భోజన పథకాన్ని 7 మండలాలను మహేశ్వరం, బాలాపూర్, అబ్దుల్లాపూర్ మెట్టు, హయత్ నగర్, కొత్తూరు, నందిగామ, శంషాబాద్, మండలాలను స్వచ్ఛంద సంస్థ అక్షయపాత్రకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారులు నిర్ణయించారని, ఈ యొక్క నిర్ణయం అమలు జరిగితే 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజనం వంటలు చేస్తున్న కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని సాంబశివరావు దృష్టికి తీసుకువచ్చారు. అనేక నష్ట కష్టాలు భరించి మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేసే వారంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పొట్టకొట్టే నిర్ణయాన్ని ఉపసమరించుకునే విధంగా అసెంబ్లీలో చర్చించాలని వారు కోరారు.



## రుణమాఫీపై ఆందోళన... ఫిర్యాదుల వెల్లువ

పునః పరిశీలన చేస్తామని అభయమిస్తున్న అధికారులు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** లక్ష లోపు రుణాల మాఫీపై రైతుల నుంచి ఆవేదన వ్యక్తమవుతుంది. ప్రభుత్వం చెప్పినట్లుగా రుణమాఫీ జరగలేదన్న ఆవేదన రైతుల నుంచి వ్యక్తమవుతుంది. ప్రభుత్వం చెప్పిన దాని ప్రకారం చూస్తే 50 శాతం మందికి కూడా రుణమాఫీ అమలు కాలేదని సమాచారం. మొదటి దఫాలో ఒక ఖమ్మంజిల్లాలోనే 52వేల మందికి పైగా రైతులకు లక్ష లోపు రుణాలు మాఫీ కావాల్సి ఉంది. ఏ ఇతర బ్యాంకుల్లోను రుణాలు లేకుండా ఒకే బ్యాంకులో లక్ష లోపు రుణమున్నప్పటికీ మాఫీ కాలేదు. బ్యాంకు అధికారులు మాత్రం తాము మాఫీ జాబితాను ఇచ్చామని కానీ ఎందుకు రాలేదో మాకు తెలియదంటూ సమాధానం ఇస్తున్నారు. కొన్ని చోట్ల సహకార సంఘాల సిఈవోలు, బ్యాంకు అధికారులు ఉన్నతాధికారులకు పంపించినా రుణమాఫీ జాబితాను రైతులకు చూపుతున్నారు.

రైతులు వ్యవసాయ కార్యాలయా ల చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా రు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎట్టి పరిస్థితుల్లో లక్ష లోపు రుణాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ రైతుల్లో మాత్రం సంతృప్తి వ్యక్తం కావడం లేదు.

సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌కు పెద్ద సంఖ్యలో రైతులు తమ బ్యాంకు పాసుపుస్తకాలు, భూ పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకుని వచ్చి ఫిర్యాదు చేశారు. తమకు రుణమెందుకు మాఫీ కాలేదో అర్థం కావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని కంటే ముందు బ్యాంకు ల వారీగా ఏ రైతుకు ఎంత అప్పు ఉందో మొత్తం అన్ని బ్యాంకుల్లో కలిపి ఎంత అప్పు ఉందో తెలిస్తే రుణాల మాఫీ విషయంలో పూర్తి స్పష్టత వస్తుందన్న భావన వ్యక్తమవుతుంది. సహకార సంఘాలు, ఇతర వాణిజ్య బ్యాంకులు రైతులకు ఇచ్చిన రుణాలకు సంబంధించి స్పష్టతతో ఉన్న ఎందుకు ఈ గందరగోళం నెలకొన్నదో అర్థం కావడం లేదని రైతులు అంటున్నారు. బ్యాంకులు పట్టాదారు పాసుపుస్తకాలను తమ వద్ద ఉంచుకుని అప్పులు ఇచ్చాయని ఇప్పుడు అప్పుల విషయంలో మాఫీ ఎందుకు వర్తించడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. లక్ష లోపు రుణాల మాఫీయే ఇంత గందరగోళంగా ఉంటే మరో రెండు దశల రుణమాఫీ స్పష్టత ఎలా ఉంటుందని రైతులకు ఏ మేరకు న్యాయం జరుగుతుందన్న ఆవేదన కూడా రైతుల నుంచి వ్యక్తమవుతుంది.

ప్రభుత్వం మొత్తం రుణ వివరాలు తెలుసుకుని పకడ్బందీగా లక్ష లోపు రుణాలను మాఫీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే..
## బిజెపి కావడి యాత్ర మార్గంలో ఆంక్షలు : జి. నిరంజన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గత కొద్దిరోజులుగా దేశంలో అలజడి రేపిన కావడి యాత్ర మార్గంలోని హోటళ్ళు, దుకాణాలు, తోపుడు బండ్లపై వాటి యజమానులు, పనిచేసే సిబ్బంది పేర్లను రాయాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాల ఉత్తర్వులపై సుప్రీం కోర్టు స్టేను విధించడం శుభపరిణామం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యాక్షుడు జి. నిరంజన్ అన్నారు. గాంధీ భవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సుప్రీం కోర్టు విధించిన స్టేను స్వాగతిస్తుందన్నారు. లోకసభ ఎన్నికలలో ఆశించిన సీట్లు రాని బిజెపి, దేశంలో మతాల మధ్య, కులాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ప్రజల మధ్య పరస్పర విశ్వాసం, సౌభాతృత్వాన్నిపెంచాల్సింది పోయి, బిజెపి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఈ యాత్ర మార్గంలో అన్య మతస్తులకు చెందిన షాపులను, హోటళ్ళ నుండి ఈ భక్తులను దూరంగా ఉంచే దురుద్దేశ్యంతో ఈ నిబంధనలను విధించడం జరిగిందన్నారు. ఇది జాతి వ్యతిరేక నిర్ణయమన్నారు. ప్రధాని మంత్రి మోదీ భవిష్యత్తులో ఎక్కడా ఇటువంటి అనుచిత నిబంధనలను పెట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. యోగి ఆదిత్యనాథ్ ఆ పేరు ఉండటానికి అనర్హులన్నారు. అసలైన యోగిలో ద్వేషం ఉండదన్నారు. కానీ ఈయనలో ఉన్నదంతా ద్వేషమే అన్నారు.

**దివ్యాంగులకు స్మితా సబర్వాల్ క్షమాపణలు చెప్పాలి..**

ఐఎఎస్ అధికారి స్మితా సబర్వాల్ దివ్యాంగుల పట్ల చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని నిరంజన్ డిమాండ్ చేశారు. ఒక అధికారిణిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉండి దివ్యాంగుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను స్మితా సబర్వాల్ ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు దివ్యాంగులను అవహాస్యం చేసినట్లుగా అవహేళనగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భగవంతుడు దివ్యాంగులలో కూడా ఒక అనూహ్యమైన శక్తిని ప్రసాదిస్తారని ఆమె గ్రహించాలని హితవు పలికారు. ఎంతో మంది దివ్యాంగులు అద్భుత ప్రతిభను ప్రదర్శించిన సందర్భాలు కోకొల్లలన్నారు. అధికారిణిగా ఉన్న ఆమె ఈ వ్యాఖ్యలతో దివ్యాంగులు మానసికంగా ఎంతగా బాధపడతారో ఆలోచించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటువంటి వ్యాఖ్యలను ఉపేక్షించకుండా తగిన చర్యలు తీసుకోవాలని నిరంజన్ కోరారు.

## గత రెండున్నరేళ్లుగా పెండింగ్‌లో డిఎలు

త్వరలో చర్చించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి: ఎస్‌టియు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా,ఆరు నెలలకొక సారి ప్రభుత్వం చెల్లించే కరువు భత్యం (డి.ఎ), గత రెండున్నరేళ్లుగా అమలుకు నోచుకోవడం లేదని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పర్వత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. సదానందం గౌడ్ తెలిపారు. పిఆర్‌సి గడువు ముగిసి ఈ నెలతో సంవత్సర కాలం పూర్తయిందని, అయినప్పటికీ సంబంధిత ఆ కమిటీ మాత్రం ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం లేదని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు చెల్లిస్తున్న ప్రభుత్వం, పెండింగ్‌లో ఉన్న డి.ఎ,పిఆర్‌సిల అంశాన్ని మంత్రివర్గ సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అన్నదాతలకు ప్రభుత్వం రూ. 2 లక్షల రుణ మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నో అవాంతరాలను అధిగమించి, బదిలీలు, పదోన్నతులు పూర్తి చేసిన తరహాలోనే ఉపాధ్యాయ ఉమ్మడి సర్వీస్ నిబంధనల రూపొందించి, ఖాళీగా ఉన్న ఎంఇఒ, డిప్యూటీ ఇఒ, డైట్, జూనియర్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందపర్చినట్టుగా ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని , జిఒ 317 సమస్యను మంత్రి వర్గ ఉప సంఘం సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఎం.పర్వత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. సదానందం ప్రభుత్వాన్ని కోరారు.




## రాహుల్ గాంధీ ప్రధాని అనే.. ఊహల్లో ఉన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి : వి.హనుమంత రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాహుల్ గాంధీ ప్రధాని అనే ఊహల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఉన్నాడని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎం.పి. వి.హనుమంత రావు ఎద్దేవా చేశారు. గాంధీ భవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 400 సీట్లు గెలుస్తుందన్నారని, కానీ 300 సీట్లు కూడా గెలుచుకోలేకపోయారన్నారు. సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ అన్నారు కానీ, మైనారిటీలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. క్యాబినెట్‌లో బిజెపి ఒక్క మైనారిటీకి కూడా చోటు కల్పించలేదన్నారు. కుల వృత్తులను పట్టించుకోరా? అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే ఖచ్చితంగా కులగణన జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం ఎక్కువ రోజులు నడవదన్నారు. త్వరలోనే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారన్నారు.

## మరో రెండు రోజులు వర్షాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో రెండురోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. ఉత్తర ఛత్తీస్‌గఢ్ వద్ద అల్పపీడనం కేంద్రీకృతమైందని, ప్రస్తుతం తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా కొనసాగుతుందని, దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఉందని తెలిపారు. ఆవర్తనం సగటున సముద్రమట్టం నుంచి 7.6 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందన్నారు. ఎత్తుకు వెళ్లేకొద్దీ అగ్నేయ దిశగా వొంగి ఉందన్నారు. రుతుపవన ద్రోణి సోమవారం జైసల్మేర్, అజ్మీర్, గుణ, తూర్పు మధ్యప్రదేశ్ పరిసర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృతమై అప్పపీడనం మీదుగా వెళ్తూ, తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు సగటన సముద్రమట్టానికి 1,5 కి.మీ ఎత్తులో కొనసాగుతోందన్నారు. మరోవైపు రాష్ట్రంలో సోమవారం కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తూగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.

## తెలంగాణకు న్యాయబద్ధంగా నిధులు కేటాయించాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో తెలంగాణ విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలుకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించేలా చూడాలని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి రవాణా, బిసి సంక్షేమశాఖ, హైదరాబాద్ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నుంచి ప్రతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులుగా బాధ్యతను నేరవేర్చాలని వారిని కోరారు. సోమవారం సచివాలయంలోని మీడియా పాయింట్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రయోజనాలు కాపాడటానికి మిగిలిన 15మంది ఎంపిలు, 8 మంది రాజ్యసభ సభ్యులు సమన్వయం చేసుకొని అధనంగా నిధులు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం కేంద్రానికి అన్ని విధాలుగా సహకరించేందుకు సంసిద్ధంగా ఉన్నామని,పెడరల్ సిస్టమ్‌లో రాష్ట్రానికి రావాల్సిన ప్రతి రూపాయినే అడుగుతున్నామని, వాటిని కేటాయించేలా చూడాలని కోరారు. అదేవిధంగా ప్రత్యేకంగా హైదరాబాద్‌కు రావాల్సిన డిఎంఎఫ్‌టి నిధులు కేటాయించడం లేదని, వాటితో పాటు కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు విడుదల చేయాలన్నారు. గత 10 ఏళ్లుగా తెలంగాణాకి అన్యాయం జరుగుతోందని ఇప్పుడైనా న్యాయం చేయాలని కోరారు. హైదరాబాద్ నగరంలో పాటు తెలంగాణ లోని అన్ని జిల్లాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. గత 10 ఏళ్లుగా కేంద్రం రేషన్ కార్డుల సంఖ్య పెంచలేదని, వాటిని పెంచడంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. నవోదయ స్కూల్ లు ,సైనిక్ స్కూల్ లు మంజూరు చేయాలని,బయ్యారం ఉక్కు కర్మాగారంతో పాటు విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు , గ్యాస్ ,పెట్రోల్ ,డీజిల్ ధరలు తగ్గించాలని, ఇరిగేషన్ ప్రాజెక్టుల అంశంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.



## త్వరలోనే రెండవ విడత రుణ మాఫీ

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రెండవ విడత పంట రుణమాఫీని సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మొదటి విడతగా రూ.లక్షలోపు రుణాలకు సంబంధించి 11.50 లక్షల కుటుంబాలకు రూ.6098.94 కోట్లను విడుదల చేశామన్నారు. వీటికి సంబంధించి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నుంచి అందిన సమాచారం మేరకు 11.32 లక్షల కుటుంబాలకు రూ.6014 కోట్ల జమా కాగా, సాంకేతిక కారణాలతో 17,877 ఖాతాలకు సంబంధించి రూ.84.94 కోట్లు రైతుల అకౌంట్లలో జమ కాలేదన్నారు. ఆర్‌బిఐ సూచించిన వివరాల ప్రకారం ఆ రైతుల ఖాతాలలో పేర్కొన్న సాంకేతిక సమస్యలను సరి చేసి, ఆర్‌బిఐ నుండి నిధులు వెనక్కి రాగానే తిరిగి ఆయా ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. వాణిజ్య బ్యాంకులకు అనుసంధానం చేయబడిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (సీడెడ్ సంఘాలు)కు సంబంధించి మిగిలిన కొన్ని రుణ ఖాతాల (15,781) తనిఖీ నేటితో పూర్తవుతుందని, ఆ ఖాతాలకు కూడా రుణమాఫీ నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## జోరా పబ్‌లో డ్రగ్స్ కలకలం

### 11 మందికి పాజిటివ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** జూబ్లీహిల్స్ పబ్‌లలలో మళ్లీ డ్రగ్స్ కలకలం రేపింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం అర్ధరాత్రి జూబ్లీహిల్స్‌లోని జోరా పబ్‌పై నార్కోటిక్ అధికారులు, స్థానిక పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఈ సందర్భంగా పబ్‌లో ఉన్న వారందరికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా 11 మందికి పాజిటివ్ వచ్చింది. వీరంతా డ్రగ్స్ సేవించి ఉన్నారని తేలడంతో పోలీసులు అరెస్టు చేశారు.జోరాపబ్‌లో "వైట్ అండ్ వైట్" ఈవెంట్ జరిగింది. ఈ ఈవెంట్‌లో డ్రగ్స్ వినియోగిస్తున్నారని పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో వారు దాడి చేయడంతో డ్రగ్స్ వ్యవహారం బయటపడింది. ఈ డ్రగ్స్ ఎవరు తీసుకువచ్చారు, అందులో ఎవరెవరి ప్రమేయం ఉందనే అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. డ్రగ్స్ వినియోగించినందుకు పబ్ నిర్వాహకులపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవలే ఒక పబ్‌పై దాడి చేయగా 25 మంది పట్టుబడిన విషయం తెలిసిందే. తాజాగా జోరా పబ్‌లో 11 మంది పట్టుబడ్డారు. వీరంతా ఉన్నత వర్గాల పిల్లలని తేలింది. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ఒక కంట కనిపెట్టుకుంటూ ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.





**శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)**

కేశవాపురం-జగన్నాధపురం గ్రా॥, పాల్వంచ మం॥, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

RC No. SKDD/34/2024 — సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం-5 — తేది: 22-07-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో నందు గల శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)నకు 2024-2025 సంవత్సరమునకు చెందిన వివిధ రకముల వేలములు సీల్ టెండర్-కం- బహిరంగవేలంపాట ద్వారా **తేది: 27.07.2024, శనివారం ఉదయం 11.00 గంటలకు** దేవస్థాన ఆవరణలో జరుపుటకు నిర్ణయించడమైనది. **తేది: 21-07-2024 నుండి తేది 27-07-2024 ఉదయం 11-00 గం॥ వరకు** దేవస్థాన కార్యాలయం నందు టెండర్ షెడ్యుల్స్ లభించును. ఈ వేలంపాటలో పాల్గొనువారు **రూ.200/-** చెల్లించి షెడ్యూల్ పొందవలయును. సీల్ టెండర్స్ **తేది: 27.07.2024 10-30 గంటలకు** దేవాలయ ఆవరణ నందు పెట్టబడిన టెండర్బాక్సు నందు క్రింద షెడ్యులు నందు చూపబడిన విధముగా ధరవత్తు డి.డి. జతపర్చిటెండర్ వేయవలయును. ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించగలరు.

| క్ర.సం. | పాట వివరము | డిపాజిట్ సొమ్ము రూ. | పాట కాలపరిమితి | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1) | షాపు నెం-1 (పాత కాంప్లెక్స్) | 2,00,000/- | 01.08.2024 నుండి వరకు 30.06.2025 (11 నెలలు మాత్రమే) | |
| 2) | షాపు నెం-2 (పాత కాంప్లెక్స్) | 1,00,000/- | | |
| 3) | షాపు నెం-3, 4 (షాపు ఒక్కంటికి) (పాత కాంప్లెక్స్) | 50,000/- | | |
| 4) | షాపు నెం-2 (కొత్త కాంప్లెక్స్) | 50,000/- | | |
| 5) | తలనీలాలు ప్రోగుచేసుకొను లైసెన్సు హక్కు | 2,00,000/- | | |
| 6) | చీరలు ప్రోగు చేసుకొనే లైసెన్సు హక్కు | 2,00,000/- | | |
| 7) | పూలదండలు అమ్ముకునే లైసెన్సుహక్కు | 20.000/- | | |
| 8) | ఫోటోలు తీసుకునే లైసెన్సుహక్కు | 20,000/- | | |
| 9) | దేవస్థానం తరపున ప్రోగుచేసిన తలనీలాల అమ్మకం | 50,000/- | | |

DIPR R.O. No. : 1981-PP/CL/ADVT/1/2024-25 Date: 22-07-2024 — సం/- కార్యనిర్వాహణాధికారి

ప్రజాపక్షం
మంగళవారం, జులై 23

# యుపి, ఖండ్‌లకు సుప్రీం షాక్

శ్రావణమాసం పొడవునా (జులై 22 నుండి ఆగస్టు 19వరకు) ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో శివభక్తులు చేబట్టే కన్వార్ (కావడి) యాత్రను ఉపయోగించుకుని రాజ్యాంగ విరుద్ధంగా మత వివక్షను అమలు జరిపి లబ్ధిపొందేందుకు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలకు సుప్రీంకోర్టు అడ్డుకట్టవేసింది. శ్రావణమాసంలో గంగానదినుండి పవిత్ర జలాలను తెచ్చి శివలింగాలను అభిషేకించే మతవిశ్వాస కార్యక్రమం ఎప్పటినుండో జరుగుతోంది. శివభక్తులు జలంకోసం, జలంతో ప్రయాణించే సుదూర మార్గం వెంట పోలీసు యంత్రాంగం ఎలా శాంతి పరిరక్షణ చర్యలు చేబడుతుందో అలాగే పెద్ద – చిన్న వ్యాపారులు కూడా ధాబాలు, లాగుడుబండ్లతో యాత్రికులకు ఆహార పదార్థాలు విక్రయిస్తూ ఉంటారు. యాత్రికులు సహజంగా మాంసాహారం ముట్టకుండా నిష్టపాటిస్తారు. ఇది వ్యాపారం చేసే వారికీ తెలుసు. అయితే ఈ సంవత్సరం దీన్ని వివాదాస్పదం చేశారు ముజఫర్‌నగర్ పోలీసులు, వారి ఉత్తర్వును సమర్థించిన ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ బిజెపి ప్రభుత్వాలు, ప్రసిద్ధ మహంకాళి క్షేత్రమున్న మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని పురపాలక సంఘం. ఏమిటా ఉత్తర్వు : రహదారి వెంట ఆహార శాలలు ఏర్పాటు చేసిన వ్యాపారులు తమ దుకాణాల ముందు పెట్టే బోర్డులపై దాని యజమాని పేరు, మొబైల్ నెంబర్ రాయాలన్నది పోలీసు కమిషనర్ ఆదేశం. దాంతో వారి మతమేమిటో తెలిసిపోతుంది. ఆ రకంగా ముస్లింల వ్యాపారాన్ని దెబ్బతీయవచ్చు. అది చట్టవిరుద్ధం, వివక్షాపూర్వకం అని విమర్శలు రావటంతో పోలీసులు తమ ఉత్తర్వు 'ఐచ్ఛికం' అన్నారు. కాని యజమానులపై ఒత్తిడి చేసి హిందూయేతర పనివారలను తొలగిస్తున్నారు. పోలీసు చర్యను సమర్థిస్తూ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేశాయి. ఈ ఉత్తర్వు ముస్లిం, ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి బౌద్ధులు వంటి పనివారల పట్ల వివక్ష చూపుతోందని, దీనికి ఏ చట్టం సమర్ధన లేదని వాదిస్తూ టిఎంసి ఎంపి మహువా మొయిత్రి, విద్యావేత్త అపూర్వానంద్ ఝా, కాలమిస్ట్ ఆకార్ పటేల్, పౌరహక్కుల రక్షణ సంఘం తదితరులు సుప్రీంకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేయగా, జస్టిస్‌లు హృషికేషన్ రాయ్, ఎస్‌విఎన్ భట్టి సోమవారం విచారించి ఆ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలుపు చేస్తూ, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు పంపుతూ విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. సోమవారం విచారణకు ఆ ప్రభుత్వాల తరఫున ఎవరూ హాజరు కాలేదు. ఆహారశాలల యజమానులు బోర్డుపై తమ పేరు, మొబైల్ నెంబర్ రాయపనిలేదని, పనివారల పేర్లు ప్రదర్శించపనిలేదని తాత్కాలిక ఉత్తర్వు తెలిపింది. అయితే తమది శాఖాహారశాలో లేదా మాంసాహారశాలో రాయాలని ఆదేశించింది.

పోలీసు, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వు రాజకీయ దుమారం రేపింది. ఇండి కూటమి పార్టీలేగాక, ఎన్‌డిఎలోని రాష్ట్రీయ లోక్‌దళ్, జెడియు, ఎల్‌జెపి ఆ ముస్లిం, ఎస్‌సి, ఎస్‌టి, బిసి వ్యతిరేక ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని కోరాయి. లోక్‌సభ ఎన్నికల్లో ముస్లింలను ఏకాకులను చేస్తూ బిజెపి చేసిన దుష్ప్రచారం వేడి తగ్గకమునుపే ఉత్తరప్రదేశ్‌లో త్వరలో 10 అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలు రానున్నాయి. వాటిలో 5 సమాజ్‌వాది పార్టీవి. మెజారిటీ సీట్లు గెలుపొందటం ద్వారా తమ పలుకుబడిని పునరుద్ధరించుకోవాలని చూస్తున్న యోగి ఆదిత్యనాథ్ ఈ ముస్లిం వ్యతిరేక ఉత్తర్వు జారీ చేశారనవచ్చు. పార్లమెంటులో కూడా దీనిపై దుమారం రేగనుంది. బిజెపి నాయకులు తమది మైనారిటీ ప్రభుత్వం, మిత్రులపై ఆధారపడిఉన్న ప్రభుత్వం అనే స్పృహలేకుండా పాత పద్ధతుల్లోనే ఏకపక్షంగా వ్యవహరిస్తే ఫలితం అనుభవించాల్సి ఉంటుంది.

# అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాట్లకు అగ్ని పరీక్ష!

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికకావాలని పరుగులుపెట్టిన జో బైడెన్ హఠాత్తుగా తీసుకున్న 'యూటర్న్' మొత్తం డెమోక్రాటిక్ పార్టీని గందరగోళంలోకి నెట్టేసింది. 'తర్వాత ఏమిటి?' అనే ప్రశ్న పార్టీ శ్రేణులను వేధిస్తున్నది. ఒకవైపు మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ప్రచారంలో ముందుకు దూసుకెళుతుంటే, మరోవైపు డెమోక్రాట్లు అధ్యక్ష పదవికి అభ్యర్థి ఎవరో తెలియని పరిస్థితిలో ఉన్నారు. తన స్థానంలో వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ పోటీలో ఉంటుందని బైడెన్ చెప్పినప్పటికీ, ఆమె అభ్యర్థిత్వం అనుకున్నంత సులభం కాదు. అది పూర్తిగా బైడెన్ నిర్ణయం అంతకంటే కాదు. ఈ ఏడాది ఆగస్టు 19–22 మధ్య చికాగోలో డెమోక్రాట్ల సదస్సు జరుగుతుంది. అందులో అధ్యక్ష పదవికి పోటీ చేసే అభ్యర్థి ఎంపిక జరుగుతుంది. బైడెన్ ఊహిస్తున్నట్టు హారిస్ ఎంపిక ఆషామాషీ వ్యవహారమేమీ కాదు. నిజానికి ఆ సమావేశంలో బైడెన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇప్పుడు మారిన పరిస్థితుల్లో, అభ్యర్థి ఎవరన్నది ప్రస్తుతానికి సమాధానం లేని ప్రశ్నే. సుమారు 4,700 మంది ప్రతినిధుల్లో అత్యధిక శాతం మంది బైడెన్ మద్దతుదారలేనన్నది నిజం. సమోవాను మినహాయించి, దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ బైడెన్ ఆధిక్యాన్ని కనబరిచారు. ఆయనకు సుమారు 3,896 మంది డెలిగేట్ల మద్దతు ఉందని అంచనా. అంతమాత్రం చేత, ఆయన ప్రతిపాదించిన కమలా హారిస్ పేరును డెమోక్రాటిక్ పార్టీ సదస్సు ఆమోదిస్తుందని అనుకోవడానికి వీల్లేదు. బైడెన్ వైదొలగడంతో, అధ్యక్ష పదవికి డెమోక్రాటిక్ అభ్యర్థిగా ఎన్నికయ్యేందుకు ఎవరైనా ప్రయత్నించవచ్చు. లాబీయింగ్ చేయవచ్చు. పోటీలో ఉండవచ్చు. ట్రంప్‌ను సమర్థంగా ఎదుర్కొని, డెమోక్రాటిక్ పార్టీని తిరిగి అధికారంలో నిలబెట్టే సామర్థ్యం ఎవరికి ఉందో తొలుత బేరీజు వేసుకుంటారు. జాతి, భాష, మతం వంటి అంశాలు కూడా ప్రధాన భూమిక పోషిస్తాయి. బైడెన్ ఆమోదించినప్పటికీ, డెమోక్రాట్లు హారిస్‌కు పట్టంగట్టి, అభ్యర్థిగా నిలబెడతారా అన్నది అనుమానమే. అవకాశం దక్కించుకోవాలంటే, వివిధ రాష్ట్రాలతోపాటు ప్రాంతాలు, కొలంబియా జిల్లాల నుంచి పార్టీకి ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రతినిధుల్లో సుమారు 4000 మంది మద్దతును దక్కించుకోవాలి. అంతేకాదు, 700లకుపైగా ఉన్న మాజీ అధ్యక్షుడులు, మాజీ ఉపాధ్యక్షులు, సూపర్ డెలిగేట్స్ సుముఖత వ్యక్తం చేయడం అత్యవసరం. వారే మొత్తం డెలిగేట్స్ నిర్ణయాలను ప్రభావితం చేస్తారు. నిజానికి బైడెన్ తన నిర్ణయాన్ని ప్రకటించకముందే, కమలా హారిస్‌తోపాటు కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసోమ్, మిషిగాన్ గవర్నర్ గ్రెట్చెన్ విట్మెర్ తాము కూడా పోటీలో ఉన్నట్టు ప్రకటిచారు. హారిస్‌ను తన 'రన్నింగ్‌మేట్'గా బైడెన్ ప్రకటించిన తర్వాత, చాలా మంది డెమోక్రాట్లు బహిరంగంగానో, చాటుగానో ఆ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష స్థానం ఇప్పటి వరకూ మహిళలకు దక్కలేదు. హారిస్ ఈ అవకాశాన్ని దక్కించుకుంటే, దేశ అత్యున్నత పదవికి పోటీలో ఉన్న మొదటి నల్లజాతి మహిళగా, దక్షిణాసియా సంతతికి చెందిన మొదటి వ్యక్తిగా చరిత్ర పుటల్లో చోటు సంపాదించుకుంటుంది. అమెరికాలో నల్లజాతి ఓటర్లను నిర్ణయాధికారులుగా పేర్కొంటారు. ముఖ్యమంగా నల్లజాతి మహిళల ఓట్లు అభ్యర్థులకు అత్యవసరం. అందుకే, బైడెన్ తన 'రన్నింగ్‌మేట్'గా కమలను ఎంచుకున్నాడు. తాను పోటీ నుంచి వైదొలగినప్పుడు కూడా ఆమెనే తన స్థానంలో అభ్యర్థిగా ఎంపిక చేయాలని అభ్యర్థించారు. ఆమెతో తీవ్రంగా పోటీపడుతున్న న్యూసోమ్, విట్మెర్ ఇద్దరూ శ్వేతజాతీయులే. కమలను అభ్యర్థిగా ఎంపిక చేయకపోతే, నల్లజాతీయుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుందా? దీర్ఘకాలంలో ఎలాంటి ప్రభావం ఉంటుంది? ఒకవేళ ఎంపిక చేస్తే, శ్వేత జాతీయుల స్పందన పార్టీకి అనుకూలంగా ఉంటుందా? వంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు వెతుక్కోవాలి. అన్ని కోణాల నుంచి పరిస్థితులను సమీక్షించి, చర్చించి, నిర్ణయం తీసుకోవాలి. అందుకే, బైడెన్ తనకు బదులు కమల పోటీ చేస్తుందని ప్రకటించినప్పటికీ, అది కార్యరూపం దాల్చడం అసాధ్యం కాకపోయినా, సులభసాధ్యం మాత్రం కాదు. ఆమె ఇప్పటి వరకూ దేశ ప్రజలపై తనదైన ముద్ర వేయలేకపోయింది. సమర్థతగల నాయకురాలిగా తనను తాను నిరూపించుకోలేకపోయింది. డెమోక్రాట్లలోనూ ఆమె పట్ల సానుకూల వైఖరి ఉన్నట్టు కనిపించడం లేదు. అతి తక్కువ సమయంలో, ఎక్కువ మంది మద్దతును పొందడం ఆమె ముందు న్న సవాలు. బైడెన్ ఎంపిక సరైనదేనని నిరూపించుకోవాల్సిన బాధ్యత కూడా కమల పైనే ఉంది. ఇక, ప్రచారానికి అవుతున్న ఖర్చు కూడా డెమోక్రాటిక్ పార్టీ ప్రతినిధులు ఒకసారి సమీక్షించాలి. బైడెన్ వైదొలగిన తరుణంలో, నగదు వ్యవహారాల బాధ్యతను ఎవరికి ఇవ్వాలో నిర్ణయించాలి. ఇప్పటి వరకూ 91 బిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. డెమోక్రాటిక్ ప్రచార కమిటీలు బైడెన్ వద్ద ఉన్న మొత్తాన్ని 240 మిలియన్ డాలర్లకుపైగా పెంచాయి. ఆ మొత్తాలను కమల సక్రమంగా నిర్వహించగలుగుతుందని ప్రచార ఖర్చుల నిపుణుల అభిప్రాయం కావచ్చు. ఎందుకంటే, ప్రచార కమిటీ నిధులను సంయుక్తంగా బైడెన్, కమల పేరు మీద కేటాయించింది. డెమోక్రాట్లు కమలను కాకుండా, మరొకరిని అధ్యక్ష పదవికి అభ్యర్థిగా నామినేట్ చేస్తే, పార్టీ ఖాతాలపై సదరు నామినీకి హక్కు ఉంటుంది. కానీ, విపరీతమైన పరిమితుల మధ్య ఖర్చులు చేయాల్సి ఉంటుంది. ప్రచార కమిటీ ఒక స్వతంత్ర రాజకీయ వ్యయ కమిటీగా మారవచ్చని న్యాయ నిపుణులు అంటున్నారు. కానీ, ఆయా మొత్తాలను కొత్త వ్యక్తి లేదా నామినీకి బదిలీ చేయడానికి వీల్లేదు. ఈ విషయాన్ని కూడా పార్టీ ప్రతినిధులు పరిగణలోకి తీసుకోవాలి. బైడెన్ మరోసారి అధ్యక్ష పదవికి పోటీలో ఉన్నప్పుడు, ఎలాంటి సమస్యలు లేవు. రాలేదు. ఆగస్టు నాటి సదస్సులో అతనిని పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం కేవలం ఒక లాంఛనంగా ఉండేది. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారాయి. బైడెన్ వైదొలిగారు. ఆ స్థానంలో కమల పేరను ప్రతిపాదించారు. ఆమె అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు అన్ని విధాలా అర్హురాలని కితాబునిచ్చారు. ప్రతినిధుల్లో అత్యధిక శాతం మంది ఆయన మద్దతుదారులే కాబట్టి, కమల ఎంపికకు ఎలాంటి సమస్యలు ఉండవన్న అభిప్రాయం వ్యక్తం కావడం సహజం. కానీ, పరిశీలకుల అభిప్రాయం మరో విధంగా ఉంది. బైడెన్‌కు ఇచ్చిన గౌరవం, ఆయనపై ఉన్న నమ్మకం కమల పట్ల కూడా పార్టీ శ్రేణులకు, ప్రతినిధులకు ఉంటుందని అనుకోరాదు. అంతేగాక, తన ప్రత్యర్థి ట్రంప్‌తో జరిగిన మొదటి డిబేట్‌లో దారుణంగా విఫలమైన కారణంగా బైడెన్ ప్రతిష్ట మసకబారింది. అధ్యక్షుడిగా సేవలు అందించే శారీరక, మానసిక శక్తి ఆయనకు లేదని ట్రంప్‌సహా రిపబ్లికన్లు పెద్దఎత్తున ప్రచారం చేశారు. ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం తర్వాత అతని గ్రాఫ్ పెరిగిపోయింది. సహజంగానే డెమోక్రాట్లు చాలా మంది బైడెన్ పట్ల అసంతృప్తి, వ్యతిరేకతను వ్యక్తం చేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే బైడెన్ పోటీ నుంచి విరమించుకోవాల్సి వచ్చింది. అత ని సూచన ప్రకారం కమలను ఎంత మంది ప్రతినిధులు ఆమోదిస్తారన్నది ప్రశ్న. బైడెన్ నిర్ణయాన్ని దేశ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా స్వాగతించారు. హర్షం ప్రకటించారు. అయితే, కమలకు మద్దతునిచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. చాలా మంది ఆలోచన, వ్యవహార శైలి బహుశా ఇదే కావచ్చని పరిశీలకుల అనుమానం. కాబట్టి, ప్రస్తుతానికి బైడెన్ నిర్ణయంతో డెమోక్రాటిక్ పార్టీ ఎన్నికల పరుగు తిరిగి కూడలిలోకి వచ్చి ఆగింది. అభ్యర్థిని అధికారికంగా ప్రకటించడానికి సుమారు నెల రోజుల సమయం ఉంది. ఈలోగా ఎన్నికల ప్రచారం ఏ విధంగా ముందుకు సాగుతుందనేది ఆసక్తి రేపుతున్నది. కమల తనను తాను అభ్యర్థిగా ఊహించుకొని, ముందు కు చొచ్చుకుపోయే ప్రయత్నం చేయడం ఖాయం. న్యూ సోమ్, విట్మెర్‌తోపాటు మరో ఇద్దరుముగ్గురు నాయకులు ఈ అవకాశం కోసం గట్టి ప్రయత్నమే చేస్తున్నారు. వారు కమలకు ఎంతవరకూ సహకరిస్తారో తెలియదు. ఈ గందరగోళ పరిస్థితులను రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్ తనకు అనుకూలంగా మార్చుకోవడం ఖాయం. ఇప్పటికే ప్రచారంలో బైడెన్‌ను ఆయన వెనక్కు నెట్టేశారు. 'ఇమ్మిగ్రెంట్స్ వ్యతిరేకి' అనే ముద్ర నుంచి బయటపడేందుకు అనేక హామీలు గుప్పిస్తున్నారు. అమెరికాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విదేశీ విద్యార్థులకు గ్రీన్‌కార్డు అవకాశాలను ప్రకటించారు. విస్పష్టమైన హామీలు, వ్యూహాత్మక విధానాలతో ట్రంప్ దూసుకెళుతుండగా, డెమోక్రాట్లు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఇంతటి విషమ స్థితి గతంలో ఎన్నడూ ఎదుర్కొని ఉండకపోవచ్చు. ఈ అగ్నిపరీక్ష నుంచి ఎలా గట్టెక్కుతారన్నది ఆసక్తి రేపుతున్నది. డెమోక్రాటిక్ తరఫున అభ్యర్థి ఎవరనేది తెలియకపోవడంతో నెలకొన్న స్తబ్దత ఆ పార్టీ శ్రేణులను ఇరుకున పెడుతున్నది. ఈ పరిణామానికి పార్టీ ఏ స్థాయిలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందో చూడాలి.





చంద్రం



డా.కౌశల్ గోవర్ధన
వైస్ చైర్మన్
శ్రీ రామానుజ సేవా ట్రస్ట్
ధనుంజయ నర్సింగ్ హోం

# పచ్చ కామెర్లు, హెపటైటిస్ - రకాలు, లక్షణాలు, కారణాలు, చికిత్స, నివారణ

ఆరోగ్యం

అధికంగా వచ్చే వ్యాధులలో పచ్చ కామెర్లవ్యాధి ఒకటి. తగిన జాగ్రత్తలు తీసుకుని సత్వరనివారణ చర్యలు చేపట్టకుంటే ఇది మన శరీరంలో అత్యంత ప్రధానభాగమైన కాలేయాన్ని పనిచేయకుండా చేసి ప్రమాదాకరంగా మార్చే ఆస్కారం ఉంటుంది.

పచ్చ కామెర్లు.. చర్మం, కళ్లలోని తెల్లటి భాగం పసుపుపచ్చ రంగుకు మారడమే ఈ వ్యాధికి గుర్తులు. ఈ వ్యాధి.. అప్పుడే పుట్టిన శిశువు నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి వచ్చే వ్యాధి.. రక్తంలో బైలిరుబిన్ అనే పదార్థం అధికంగా చేరడం వలన ఈ సమస్య వస్తుంది. దీంతో ఎర్రరక్త కణాలలోని హిమోగ్లోబిన్ పోయాక మిగిలిపోయే భాగం& బైలిరుబిన్ పరిమాణం ఎక్కువైనప్పుడు అది చుట్టుపక్కల కణజాలాలోకి చేరి వాటికి పసుపురంగును కలిగిస్తుంది. అయితే ఈ బైలిరుబిన్ సమస్యను కాలేయం తగ్గిస్తుంది. కొన్ని సందర్భాల్లో మనం తీసుకునే ఆహార పదార్థాలు వలన కాలేయ పనితీరు దెబ్బతింటుంది. దీంతో పచ్చకామేర్ల వ్యాధి తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది. చర్మం, కళ్లు పచ్చగా మారడమే కాకుండా.. జ్వరం, అలసట, బలహీనంగా ఉంటారు.

కామెర్లకు ముఖ్య కారణాలు 3.

ఒకటి.. రక్తంలోని ఎర్రకణాలు అత్యధికంగా విచ్ఛిత్తిగా వడం. దీన్ని 'హీమోలిటిక్ జాండిస్' అంటారు.

రెండోది.. ఎర్రకణాల విచ్ఛిత్తి మూలకంగా చోటుచేసుకున్న బిలురూబిన్ లివర్ కణాలలోకి చేరలేకపోవటం. దీన్ని 'హెపాటిక్ జాండిస్' అని వ్యవహరిస్తారు.

మూడోది.. లివర్‌లో ఉత్పత్తి అయిన పైత్యరసం (బైల్) ప్రవాహ మార్గంలో అవరోధం ఏర్పడి, అది పేగులలోకి చేరలేకపోవటం. దీన్ని 'అబ్‌స్ట్రక్టివ్ జాండిస్' అంటారు.

లివర్ ఇన్ఫెక్షన్‌కు గురైనట్లయితే 'హెపటైటిస్' అని వ్యవహరిస్తారు. హెపటైటిస్ కేసుల్లో 'హెపాటిక్ జాండిస్' చోటుచేసుకుంటుంది. హెపటైటిస్‌కు ప్రధాన కారణాలు ఒకటి ఇన్ఫెక్షన్, రెండవది ఆల్కహాల్, మూడు పౌష్టికాహార లోపము..

Viral Hepatitis : వైరల్ హెపటైటిస్ భారతదేశంలో ముఖ్యంగా తీవ్ర ఆరోగ్య సమస్యగా గుర్తించబడింది. భారతీయ జనాభాలో దాదాపు 5కోట్లమందిదీర్ఘకాలిక హెపటైటిస్‌తో బాధపడుతున్నారు.

హెపటైటిస్ (Hepatitis) అనగా కాలేయానికి చెందిన వ్యాధి. ఇవి వైరస్, బాక్టీరియా, ప్రోటోజోవా, కొన్ని మందులు మొదలైన వివిధ కారణాల వలన కలుగుతుంది. వీనిలో వైరస్ వలక కలిగే హెపటైటిస్ ను వైరల్ హెపటైటిస్ (Viral Hepatitis) అంటారు. వైరస్ అనగా జీవజాలంపై దాడి చేసే అతి సూక్ష్మ మైన కణాలని అర్థం.

ఇది 2 సబ్ గ్రూపులుగా విభజించబడింది.

1. ఇన్ఫెక్టివ్ హెపటైటిస్ 2. సీరమ్ హెపటైటిస్. భారతదేశంలో ఈ రెండు రకాల హెపటైటిస్ ప్రజారోగ్య సమస్యే.

1) ఇన్ఫెక్టివ్ హెపటైటిస్ .....వీటిలో 2 రకాలు. హెపటైటిస్ A, హెపటైటిస్ E.

సాధారణంగా హెపటైటిస్ A అనేది తేలికపాటి రకం వ్యాధి. బాల్యంలో వస్తుంది. అయితే హెపటైటిస్ E అన్ని వయసుల వారికి వస్తుంది. హెపటైటిస్ A, E లకు నిర్దిష్టమైన యాంటీ వైరల్ ట్రీట్‌మెంట్ లేదు. ఇది స్వీయ పరిమితి రుగ్మత. చికిత్స లక్షణం. పేషెంట్స్‌కి బెడ్ రెస్ట్ తప్పనిసరి. ఎప్పటికప్పుడు పరిస్థితి గమనించడానికి ఆస్పత్రిలో చేరడం కూడా అవసరం. పేషెంట్స్ సరిగ్గా తినలేరు. కాబట్టి వారికి ఇంట్రావీనస్ లిక్విడ్స్ అవసరం. గ్లూకోజ్ తీసుకోవాల్సి ఉంటుంది.

**2) సీరమ్ హెపటైటిస్..**

సీరమ్ హెపటైటిస్ 3 రకాలుగా ఉంటుంది. అవి బి, సి, డి. హెపటైటిస్ డి అనేది అసంపూర్ణమైన వైరస్. దీని మనుగడ కోసం హెపటైటిస్ బి అవసరం అవుతుంది. హెపటైటిస్ బి, సి రక్తం, రక్త ఉత్పత్తి మార్పిడి, లైంగికంగా, ఇంట్రావీనస్ డ్రగ్ దుర్వినియోగదారుల అంటే ఒకరికి వాడిన ఇంజెక్షన్‌ని మరొకరికి వాడడం ద్వారా వ్యాపిస్తుంది. ఈ హెపటైటిస్‌లో ఇన్ఫెక్టివ్ హెపటైటిస్ వంటి లక్షణాలు ఉండవు. అంటే జ్వరం, పసుపు రంగులో కళ్ళు, మూత్రం వంటి లక్షణాలు మాత్రమే ఉంటాయి..

హెపటైటిస్ బి కోమాతో తీవ్రంగా మారడం లేదా దీర్ఘకాలిక హెపటైటిస్‌గా మారొచ్చు. ఇది కొంతమందిపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. తీవ్రమైన హెపటైటిస్ బికి ట్రీట్‌మెంట్ హెపటైటిస్ ఎ, హెపటైటిస్ ఈ ట్రీట్‌మెంట్‌లానే ఉంటుంది. కొంతమంది రోగులు తీవ్రమైన హైపటైటిస్‌ని ఎదుర్కొంటారు. దీనికి యాంటీ వైరల్ ట్రీట్‌మెంట్ అవసరం పడుతుంది.

హెపటైటిస్ బి తక్కువ కాదు. కాబట్టి, వైరల్ రెప్లికేషన్‌లను నియంత్రించడానికి జీవితకాల ట్రీట్‌మెంట్ అవసరం అవుతుంది.దీర్ఘకాలిక హెపటైటిస్ లివర్ సిర్రోసిస్ మారొచ్చు. దీంతో లివర్ మార్పిడి అవసరం. హెపటైటిస్ బిని ఎదుర్కోవడానికి ప్రజలందరికీ హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ ఒక్కటే మార్గం.

హెపటైటిస్ సి దీర్ఘకాలికంగా ఉన్నప్పటికీ తేలికపాటి హెపటైటిస్‌గా ఉంటుంది. అవి లక్షణ రహితమైనవి. ఈ సమస్య ఉన్నప్పుడు కళ్ళు, మూత్రం పచ్చగా మారడం ఉండవు. దీంతో సాధారణ పరిశోధనలు అస్తవ్యస్తమైన కాలేయ పనితీరు పరీక్షను ఎంచుకోవడంతో సమస్య గుర్తించడం కష్టం అవుతుంది. ఈ కారణంగా సమస్య ముదిరి లివర్ సిర్రోసిస్ వంటి సమస్యలతో బాధపడుతుంటారు. లివర్ సిర్రోసిస్ నిర్ధారణ జరిగిన తర్వాత 2, 3 సంవత్సరాల వరకూ లివర్ మార్పిడి జరగకుండా ఉంటుంది.. హెపటైటిస్ సి విషయంలో శుభవార్త ఏంటంటే.. ఇది పూర్తిగా నయమవుతుంది. తక్కువ ఖర్చులోనే 3 నెలల పాటు ట్రీట్‌మెంట్ ఉంటుంది.

**జాగ్రత్తలు..**

హెపటైటిస్ ఎ, ఈలను సరైన జాగ్రత్తలతో తగ్గించుకోవచ్చు. హెపటైటిస్ బి కూడా వ్యాక్సిన్‌తో నివారించొచ్చు. హెపటైటిస్ సి నయమవుతుంది. సాధారణంగా, హెపటైటిస్ ఎ, ఈ లు పెద్దగా ప్రమాదం కాదు. సిర్రోసిస్ రాక ముందు ట్రీట్‌మెంట్ చేస్తే హెపటైట్ సి కూడా కంట్రోల్ అవుతుంది. కానీ, హెపటైటిస్ బి అనేది ప్రాణాంతకం. మరణాలకు కారణమవుతుంది. ట్రీట్‌మెంట్ లేకపోతే సమస్య పెద్దగా మారి చెడు ప్రభావాలతో కూడిన లివర్ సిర్రోసిస్‌గా మారుతుంది.

# జిఐ ట్యాగ్‌తో గుర్తింపు

కేంద్ర ప్రభుత్వం ద్వారా లభించే భౌగోళిక సూచిక (జియలాజికల్ ఇండెక్స్ లేదా జిఐ)తో ఏ వస్తువుకైనా ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. జిఐ అనేది నిర్దిష్ట భౌగోళిక మూలాన్ని కలిగి ఉన్న ఉత్పత్తులపై ఉపయోగించే సంకేతం. పారిశ్రామిక ఆస్తి రక్షణ కోసం పారిస్ కన్వెన్షన్ కింద వచ్చే మేధో సంపత్తి హక్కులలో భాగంగా భౌగోళిక సూచికలను పేర్కోవచ్చు. దేశంలో జిఐ నమోదును వస్తువుల భౌగోళిక సూచికల (రిజిస్ట్రేషన్ మరియు రక్షణ) చట్టం, 1999 ద్వారా నిర్వహిస్తారు. భౌగోళిక సూచనలు సాధారణంగా వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, వైన్, స్పిరిట్ డ్రింక్స్, హస్తకళలు, పారిశ్రామిక ఉత్పత్తులకు అన్వయిస్తారు. ఇటీవల గుజరాత్‌లోని అంబాజీలో తవ్విన మార్బుల్‌కు కేంద్రప్రభుత్వం జిఐ ట్యాగ్‌ను ఇవ్వడంతో, దీని ప్రాధాన్యం ఏమిటనేది చర్చనీయాంశమైంది. అంబాజీ వైట్ మార్బుల్‌కు మన దేశంలోనేగాక, ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. ఇది సహజమైన తెలుగు రంగుతోపాటు బూడిద లేదా లేత గోధుమ రంగుతో ఉంటుంది. పాలరాయి నిర్మాణ ప్రక్రియలో ఖనిజాలు, మలినాలు కూడా ఉంటాయి కాబట్టి, ఈ వైవిధ్యాలు సహజం. అంబాజీ పాలరాయి నాణ్యతకు, మన్నికకు పేరొందింది కాబట్టే, కేంద్రం దీనికి జిఐ ట్యాగ్‌ను అందించింది.

తెలుసుకుందాం

**పాలరాయి అంటే...** పాలరాయి లేదా మార్బుల్ అనేది మెటామార్ఫిక్ రాక్. ఇది సున్నపురాయి రూపాంతరం. ఈ సున్నపురాయి అత్యంత వేడితో, తీవ్రమైన ఒత్తిడికి గురైనప్పుడు మార్బుల్ ఏర్పడుతుంది. ఇది ప్రాథమికంగా ఖనిజ కాల్సైట్ ($CaCO_3$)తో కూడి ఉంటుంది. సాధారణంగా క్లే (బంకమన్ను) ఖనిజాలు, మైకాస్, క్వార్ట్జ్ పైరైట్, ఐరన్ ఆక్సైడ్స్, గ్రాఫైట్ వంటి ఇతర ఖనిజాలను కలిగి ఉంటుంది. మెటామార్ఫిజం పరిస్థితులలో, సున్నపురాయిలోని కాల్సైట్ రీక్రిస్టలైజ్ కారణంగా శిల ఏర్పతుంది. పాలరాయిగా సున్నపురాయి మారడం సాధారణంగా కన్వర్జెంట్ ప్లేట్ సరిహద్దుల వద్ద జరుగుతుంది.

# కృత్రిమ కృష్ణ పదార్థం సాధ్యమా?

ఒకప్పుడు అసాధ్యమనుకున్న ఎన్నో విషయాలు ఇప్పుడు సాధారణమైన విషయాలుగా మారిపోయాయి. శాస్త్రసాంకేతిక రంగాలు కొత్తపుంతలు తొక్కుతున్న నేపథ్యంలో, నిత్యం ఎన్నో నూతనావిష్కరణలు, సిద్ధాంతాలు, ప్రతిపాదనలు వెలుగు చూస్తున్నాయి. ఆలోచనలు అనంతంగా సాగుతునే ఉన్నాయి. అలాంటి ప్రతిపాదనతోనే ముందుకు వచ్చారు విస్కాన్సిన్ మాడిసన్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్త శామ్యూల్ హెచ్. క్రామెర్, సెయింట్ లూయిస్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్త ఇయాన్ హెచ్. రెడ్‌మౌంట్. నిజానికి డార్క్ మేటర్ అనేది ఒక ఊహాజనిత అంశమేతప్పు, కళ్లకు కనిపిస్తున్న పదార్థం కాదు. అలాంటి కృష్ణ పదార్థాన్ని కృత్రిమంగా సృష్టించవచ్చని వీరిద్దరూ ప్రతిపాదిస్తున్నారు. అంతేకాదు, 'టాక్సియాన్' అనే కృత్రిమ డార్క్ మేటర్‌ను వీరు తయారు చేశారు. కాంతికంటే వేగవంతమైన కణాలు డార్క్ మేటర్‌ను ఉత్పత్తి చేస్తాయని వీరి ప్రతిపాదన. ఐన్‌స్టీన్ సిద్ధాంతం ప్రకారం, కాంతి కంటే వేగంగా ప్రయాణించే పదార్థం లేదు. ఉండదు కూడా. ఒకవేళ ఏదైనా పదార్థం కాంతి వేగాన్ని మించి ప్రయాణించినప్పుడు, ఆ పదార్థం తన ఉనికిని కోల్పోతుంది.

# అమెరికాలో నిత్యాపుంజాల్ ఆరంగ్రేటం

కళారంగం

కళకు హద్దుల్లేవు.. కళాకారులకు ఎల్లలు లేవు... కళ విశ్వజననం. విశ్వవ్యాప్తంగా కళాకారులు ఎక్కడున్నా అందరినీ తన ఒడిలోకి చేర్చుకుని ఆదరిస్తుంది కళామతల్లి. ఖండాంతరాలు దాటినా మన తెలుగు సంప్రదాయ కళలను ముఖ్యంగా కూచిపూడి నృత్యకళను ఎంతో పవిత్రంగా, నిష్ఠగా, పరిపుష్టి చేస్తున్న కళాకారులెందరో ఉన్నారు.

అమెరికా లాంటి గొప్పదేశంలో, విశాల సామ్రాజ్యంలోని అనేక రాష్ట్రాల్లోని తెలుగువారు మనదైన కూచిపూడి నృత్యాన్ని కొత్త తరాలకు శిక్షణ ఇస్తున్న గురువులెందరో ఉన్నారు. ఎంతో సంకల్పబలంతో, దీక్షతో యువతరం కూడా నేర్చుకుంటున్నారు.

దశాబ్ది కాలంలో ఎన్నో తెలుగు కుటుంబాలు అమెరికాకు ఉపాధి వలసదారి పట్టిన సంగతి మనకు తెలుసు. తమ జీవన విధానంతో పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ముఖ్యంగా కళల పట్ల ఎంతో శ్రద్ధ చూపిస్తూ నేర్పిస్తున్నారు.

విషయానికొస్తే అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం ''టాంపా''నగరంలో దాదాపు 6వేలకు పైగా తెలుగు కుంటుంబాలు నివసిస్తున్నాయి. దశాబ్దాలుగా అక్కడే ఉంటూ సంఘటితంగా ఏర్పడి భక్తి, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కళలనూ ఆదరిస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల నిర్వహించిన కుమారి నిత్యా పుంజాల్ కూచిపూడి ''రంగప్రవేశం'' ప్రదర్శన పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. 14వ తేదీన యుఎస్‌ఎఫ్ ఆర్ట్స్ కాలేజ్, థియే టర్‌లో 'నిత్యా' మనోహరంగా ప్రదర్శించిన కూచిపూడి ఆరంగ్రేటం ప్రక్షకుల హృదయాలను రంజింపచేసింది. దాదాపు 11ఏళ్లు నాట్యగురు శ్రీమతి మాధురి గుడ్ల శిష్యరికంలో నిత్యాపుంజేల్ కూచిపూడి నృత్య రీతుల్ని ఎంతో పట్టుదల సంకల్పబలంతో అభ్యసించింది. సిలికాన్ ఆంధ్రయూనివర్సిటీ వారి కూచిపూడి డ్యాన్స్ కోర్సును పూర్తి చేసింది. ముఖ్యంగా నృత్యంలో అభినయ రీతుల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసింది. భావ ప్రకటనలో ''శభాష్'' అనిపించుకుంది.నిఇటు నృత్య సాధన కొనసాగిస్తూనే విద్యాపరంగా ఉత్తమ ఫలితాలు సొంతం చేసుకుంది. అనేక పోటీల్లోను బహుమతులు సాధించింది. ఉత్తమ విద్యార్థినిగా పేరు తెచ్చుకుని, ప్రస్తుతం 7సంవత్సరాల డెంటల్ కోర్సును అభ్యసిస్తోంది. కార్యక్రమ ప్రారంభంలో నిత్యా నాన్నగారైన జగన్ మోహన్ పుంజాల్ రసజ్ఞులైన ప్రేక్షకులకు, నృత్యగురువుకు నట్టువాంగం కళాకారులకు స్వాగతం పలికారు. గురుశిష్య పరంపరకు గుర్తు గా నిత్యా పుంజాల్ రంగప్రవేశం చేసి తొలి నృత్యం –ముత్తుస్వామి దీక్షితువారు చక్రవాకం రాగంలో స్వరపరచిన ''గజానాయుతం'' కీర్తనతో కార్యక్రమం ప్రారంభించింది. ''కృష్ణశబ్దం'' కదిరి నరసింహా'' 'మహేశ్వరి మహకాళీ'' ''భో శంభో'' ''భామా కలాపం'' ''తరంగం'' ''థిల్లానా'' వంటి ప్రతిష్టాకరమైన కీర్తనలను తన హావ,భావా మేళవింపులతో ప్రేక్షకులని ముగ్ధలను చేసింది ''నిత్యాపుంజాల్''. ముఖ్యం గా ఆదిశంకరాచార్యుల వారు విరచించిన ''మహేశ్వరి మహకాళీ'' అన్నమయ్య విరచించిన ''కదిరి నరసింహ'' కీర్తలకు అభినయించిన నృత్యా లు, ప్రదర్శించిన హావ, భావాలు ప్రేక్షలను రంజింపచేశాయి. అటు తర్వా త కూచిపూడి ఆధ్యుడు సిద్ధేంద్ర యోగి స్వరపరచిన ''భామా కలాపం'', నారాయణ తీర్థల వారి ''థిల్లానా'' నృత్యాలు నిత్యకు నృత్యంపై గల పట్టుకు నిదర్శనమయ్యాయి.



అనంతరం నిత్య తల్లిదండ్రులు చైతన్య, జగన్ లు నట్టువాంగం గాత్ర, వాద్య కళాకారులు శ్రీమతి కె.ఆర్. సుధారాణి, సి.కె.విజయ్ రాఘవన్, సాయికుమార్ బాబు, బివి గణేష్‌లను మరియు నృత్యగురు శ్రీమతి మాధురి గుడ్లను సంప్రదాయ రీతిలో సత్కరించారు. ఈ సందర్భంగా నిత్యా అమ్మమ్మగారైన శ్రీమతి చిలువేరు కమలా రఘురామ్ నిత్యను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని దీవించారు. శాలువతో సత్కరించారు.అనంతరం నృత్యగురు మాధురి మాట్లాడుతూ నృత్యశిక్షణలో నిత్య చూపించిన శ్రద్ధ, పట్టుదల చాలా గొప్పదని గురువుగా తాను ఆశించిన ఫలితాలను ప్రదర్శించిందని, భవిష్యత్తులో గొప్ప నృత్యకళాకారిణిగా ఎదగాలని కోరుకుంటూ–ఇంతగా ప్రోత్సహించిన నిత్య తల్లిదండ్రులను అభినందించారు. తన మాధురి సూకల్ ఆఫ్ డ్యాన్స్ తరఫున నిత్యను సత్కరించి, మెమొంటో అందిజేశారు. అనంతరం చైతన్య, జగన్‌లు కార్యక్రమానికి విచ్చేసిన ప్రేక్షకులకు సహకరించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మూడు గంటలు ఆనందంగా కొనసాగిన కార్యక్రమానికి ముంజు సోమంచి, భవ్యభన్సాల్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించి కార్యక్రమాన్ని రసరమ్యంగా చేశారు.

చివరగా ఈ రోజు రంగ ప్రవేశం చేసిన కుమారి నిత్యాపుంజల్ నృత్యగురువు మాధురి గుడ్లకు, నట్టువాంగం కళాకారులకు, ఆహుతులకు కృతజ్ఞతలు తెలుపుతూ తల్లిదండ్రులకు సైతం హృదయపూర్వక కృతజ్ఞతలతో కార్యక్రమం ముగిసింది.

రఘునాథ్
సెన్సార్ బోర్డు మాజీ సభ్యుడు

## ఫిర్యాదులపై చర్యలేవి?



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ కార్యాలయల్లోనే విధులు నిర్వహించాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఎఐటియుసి) వరంగల్ జిల్లా కార్యదర్శి మియపురం గోవర్ధన్ అన్నారు. నర్సంపేట సహాయ కార్మిక శాఖ అధికారి మహమూద్ ఆలీ తీరుపై సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గోవర్ధన్ మాట్లాడుతూ ఎఎల్‌ఓ పై రెండు సంవత్సరాలుగా వివిధ స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికి ఇంత వరకు శాఖపరమైన చర్యలు తీసుకోలేదన్నారు. రెండు అంశాలపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ కార్యాలయం లోనే విధులు నిర్వర్తించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో డాటా ఎంట్రీ ఆపరేటర్లు నియమించాలన్నా రు. ఉన్నతాధికారలు దృష్టి పెట్టకపోవడంతో, నర్సంపేట ఎఎల్‌ఓపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో తన ఇష్టారితీన ప్రైవేటు వ్యక్తులను నియమించుకొని వరంగల్ పట్టణంలో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని తాను నియమించుకున్న ప్రైవేటు వ్యక్తుల ద్వారా గ్రామాలలో ఏజెంట్ల నియమించుకొని వారి ద్వారా దరఖాస్తుల స్వీకరిస్తున్నరని ఆయన ఆరోపించారు. ఆ అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలుగోజు వెంకటనారాయణ, గాన్నోజు ప్రవీణ్‌చారి, బండారి ఉమ, బోనాల రేణుక, బొజ్జవ భవాని, వంకుడోత్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## భీముని జలపాతం పరవళ్లు



**ప్రజాపక్షం/గూడూరు :** విస్తారంగ కురుస్తున్న వర్షాల కారణంగా భీముని జలపాతం పరవళ్ళు తొక్కుతుంది పర్యాటకులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నగేష్ సహాయక చర్యలు చేపట్టారు. మండలంలోని సీతానగరం గ్రామ శివారు కొములవంచ అటవీ ప్రాంతంలో ఉన్న భీముని జలపాతం ప్రకృతి స్వాయగాలతో రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో ఎత్తు పైనుండి పరవళ్లు తొక్కుతూ జాలువారుతున్న భీముని జలపాతం పర్యాటకులకు కనువిందు కలిగిస్తుంది. ఈ ప్రకృతి సోయగాలను చూడడానికి పర్యాటకులు వివిధ జిల్లాల నుండి బారులు తీరుతున్నారు. ప్రకృతి రమణీయతను చూసి పర్యటకులు మన ప్రేమికులు మంత్రముగ్ధులు అవుతున్నారు. భీముని జలపాతాన్ని చూడడానికి వస్తున్న పర్యాటకులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జలపాతం వద్ద ఊధృతి ఎక్కువగా ఉండడంతో లోపట దిగకుండా తాడును కట్టి ఏ ట్యూబ్ను పోలీసు డిపార్ట్మెంట్ నుండి రిస్క్ టీం ప్రొడక్షన్ గా అందుబాటులో ఉంచినట్లు ఎస్సై సిహెచ్ నగేష్ తెలిపారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**పస్రాపోలీస్‌స్టేషన్‌పరిధిలో రౌడీషీటర్స్‌తో, పాత నేరస్తులతో ఎస్ఐ కమలాకర్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీషీట్ గల వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించుకొని గతంలో నేరం చేసి మరల తప్పు చేసే అవకాశం ఉన్న వ్యక్తులందరి వివరాలు తెలుసుకున్నారు. ప్రసుత్తం వారం ఎక్కడ ఉంటున్నారు. ఏమి చేస్తున్నారనే విషయాలను కూలంకషంగా తెలుసుకోవడం జరిగింది. నేర ప్రవృత్తి వదిలేసి సత్ప్రవర్తనతో మెలగాలని వారికి తెలిపారు. రౌడీషీట్, సస్పెక్ట్ షీట్ కలిగిన వారి మీద పోలీస్ నిఘా ఎప్పటికి ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

## 1 నుండి నర్సంపేట డిహెచ్‌లో సేవలు



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** నర్సంపేట పట్టణంలో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆగస్టు 1నుంచి వైద్య సేవలు ప్రారంభించాలని కలెక్టర్ సత్యశారదా దేవి ఆదేశించారు. వరంగల్ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి వైద్య శాఖ అధికారులతో ఆసుపత్రి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.ఆసుపత్రిలో వైద్య సేవలకు అసరమైన పరికరాలు, ఫర్నీచర్ త్వరితగతిన సమకూర్చుకోవాలన్నారు. మంచి నీటి సరఫరా కోసం మిషన్ భగీరథ పైపు లైన్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. ప్రొఫెసర్ రాంకుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఏడు కమిటీలను ఏర్పాటు చేసి పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. నూతన వైద్య సేవలపై జిల్లాలో వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ద్వారా ప్రచారం చేయించాలన్నారు. ఆర్‌డీవో కృష్ణవేణి, నర్సంపేట మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ కిషన్, ఆసుపత్రి సూపరింటెంట్ డా.గోపాల్, టీజీఎంఐడీసీ ఈఈ ప్రసాద్, తదితరులున్నారు.

# విపత్తును ఎదుర్కోడానికి సిద్ధం

### సురక్షిత ప్రాంతాలకు బాధితుల తరలింపు

### మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వర్షాలు, వరదలు తగ్గే వరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు గ్రామ ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గోదావరి పర్యటక ప్రాంతాల ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పి డాక్టర్ శబరీష్‌లతో కలిసి మంత్రి సీతక్క ములుగు మండలంలోని రాళ్ళవాగు, మేడివాగు, గోవిందరావుపేటమండలంలోని దయ్యాలవాగు, గుండ్లవాగు, తాడ్వాయి మండలంలోని, నార్లాపూర్ చింతల క్రాస్ జంపన్నవాగు, వాజేడు మండలంలోని పూసుర్ బ్రిడ్జి వరద ప్రవాహాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ప్రాజెక్టునగర్, వెంగ్లాపూర్ గ్రామస్తులను కలిసి అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు పాటించాలని కోరారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ కొట్టుకుపోయిన బ్రిడ్జిల వద్ద రవాణా వ్యవస్థను కొనసాగించడానికి తాత్కాలిక మరమ్మత్తులు చేసి పునరుద్ధరించాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు వద్దకు ప్రజలు వెళ్ళకుం డా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి ప్రవాహం అధికంగా ఉన్న పక్షంలో ర వాణా నిలిపివేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ము ఖ్యంగా ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది సేవలు వినియోగించుకోవడానికి చొరవ చూపాలన్నారు. జిల్లాలోని జలపాతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చే యాలని తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, ఏటూరునాగారం ఐటిడిఏ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని, ఆపద సమయంలో సంప్రదించాలన్నారు. కలెక్టర్ టిఎస్ దివాకర, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, డిఎఫ్ఓ రాహుల్‌కిషన్‌జాదవ్,ఇంజనీరింగ్ అధికారులు, మం డలప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితలు పాల్గొన్నారు.

### అప్రమత్తంగా ఉండాలి

**వాజేడు:** వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలో సోమవారం పర్యటించారు. వాజేడు మండలానికి చేరుకున్న ఆమె పూసూరు బ్రిడ్జి వద్ద గోదావరి ఉధృతిని పరిశీలించారు. అనంతరం బొగత ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాం టీన్‌ను ప్రారంభించారు. సీతక్క మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయ డం కోసమే కాంగ్రెస్ ప్ర భుత్వం డ్వాక్రా మహిళల ద్వారా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించిందన్నారు. ఇంట్లో అమ్మ ఎలాగైతే నాణ్యమైనప్పుడు వండుతుందో అదే మాదిరిగా క్యాంటీన్ల ద్వారా పోషక ఆహారాన్ని అందిస్తామన్నారు.

## ఆరోగ్యకేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలకు కృషి





**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలందించాలని మహబాదు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం మహబాదు జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డు, ఫార్మసీలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తున్నదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వచ్చే రోగులకు సరైన, మెరుగైన వైద్య సేవలందించి వారికి నయం చేయాలన్నారు. ప్రజలకు సరైన విద్య, వైద్యం అందినప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సమయ పాలన పాటించాలని వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి మీరాజ్, ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికై చొరవ

**తొర్రూరు :** మహబాదు జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారానికై అధికారులు చొరవ చూపాలని మహబాదు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం మహబాదు జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి, ప్రజాప్రతినిదుల నుండి స్వయంగా ధరఖాస్తులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వినతులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు పాలకులు, అధికారులు సమన్వయంతో పనిచేసి పరిష్కరించాలని, అంటు వ్యాధులు ప్రభలకుండా చూడాలని, సురక్షిత మంచినీటిని అందించాలన్నారు. ప్రజావాణిలో 50ధరఖాస్తులు వచ్చాయన్నారు. తొర్రూరు ఆర్‌డిఒ నరసింహారావు, ఎంపిడిఒ సిలార్ సాహెబ్, ఎడిఎ శోభన్‌బాబు తదితరులున్నారు.

## 136 అర్జీలు స్వీకరణ



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**సమస్యల పరిష్కారానికి నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చెప్పుకోవాలనికలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలి. కానీ ఇతరుల మీదఆధారపడరాదని సూచించారు. వివిధ ప్రజలు పెట్టుకున్న136 అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు18, ధరణి భూ సమస్యలు 36,, పింఛన్లు కొరకు08, రుణ మాఫీ 07, ఇతర సమస్యలు 67 ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు. జిల్లా అధికారులు ఎల్లయ్య విజయలక్ష్మి, గోవింద్, బ్రహ్మాజీ, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు



**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లా, నియోజకవర్గంలో కురుస్తున్న వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గత వారం రోజులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అన్ని శాఖల జిల్లా అధికారులతో సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని అన్నారు. వరద ఉధృతి గల వాగుల పరివాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎవరికీ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వాగులపై రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అన్ని విధాలుగా అప్రమత్తం చేయాలన్నారు. అత్యవసర మైతే తప్ప ప్రజలు బయటకి వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు. గతేడాది ఇదే నెలలో మోరంచపల్లి గ్రామంలో వరదలు సంభవించి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరిగిందని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని,ప్రాణనష్టం జరగకుండా కాపాడుకోవాల్సిన భాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు.

## మేడిగడ్డకు భారీగా వరద నీరు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది.తెలంగాణ మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ప్రాణహిత నదుల ద్వారా వరద ప్రవాహం పెరిగి సోమవారం మేడిగడ్డ బ్యారేజీకి 9,54,310 క్యూసెకుల నీరు వచ్చి చేరుతోంది దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీరుదిగువకు వదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి 19600 క్యూసెక్కుల నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు.ప్రవాహం తీవ్రతను పరిశీలిస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద 103.68 వరద ప్రవాహం కొనసాగుతోంది.

## ‘స్టీల్‌బ్యాంక్’కు జాతీయస్థాయి గుర్తింపు

### అభినందించిన మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట నియోజక వర్గం ఖ్యాతీ జాతీయ స్థాయిలో మరోసారి మార్మోగింది. గ్రామాల్లో పారిశుద్యం పెంపు లక్ష్యంగా సిద్దిపేట నియోజకవర్గం పరిధి ఇబ్రహీంపూర్‌లో తలపెట్టిన ఇంకుడు గుంతల నిర్మాణం కార్యక్రమం దేశ, విదేశాల మన్ననలు పొందింది . అదే తరహాలో ప్లాస్టిక్ నిర్మూళన ధ్యేయంగా చేపట్టిన స్టీల్ బ్యాంకు కార్యక్రమం పార్లమెంట్ ఎకనమిక్ సర్వే ఇండియా బుక్‌లో ప్రచురితమై మరోమారు దేశమంత సిద్దిపేట స్ఫూర్తి ఖ్యాతిని గడించించింది. ప్లాస్టిక్ రహిత సిద్దిపేట ధ్యేయంగా మాజీ మంత్రి హరీష్‌రావు పట్టణంలో స్టీల్ బ్యాంకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతివార్డు , గ్రామాల్లో స్టీల్ బ్యాంకు అధికారులను ఏర్పాటు చేశారు. ప్రజల ఇండ్లలో శుభకార్యాలు నిర్వహించే క్రమంలో ప్లాస్టిక్ గ్లాసులు, విస్తర్లను వినియోగించకుండ స్టీల్ బ్యాంకులోని ప్లేట్లు, గ్లాసులను వినియోగించుకోవటం స్టీల్ బ్యాంక్ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమం సిద్దిపేట నియోజక వర్గం వ్యాప్తంగా అమలులో ఉంది.ఇదిలా ఉండగా దేశంలో అమలవుతున్న ప్రత్యేక కార్యక్రమాలు ప్రతిఏట పార్లమెంట్‌లో ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా బుక్‌లో ప్రచురించటం పరిపాటిగా వస్తుంది. అందులో భా గంగా ఈ యేడు పార్లమెంట్ ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా బుక్‌లో ప్రచురణ చేశారు. స్టీల్ బ్యాంక్ స్ఫూర్తిని దేశ వ్యాప్తంగా అమలు పరుస్తామని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎకనామిక్ బుక్‌లో సిద్దిపేట స్టీల్ బ్యాంకు ప్రచురణ తెలంగాణకు గర్వకారణం మాజీ మం త్రి హరీష్‌రావుసిద్దిపేట నియోజక వర్గంలో చేపట్టిన స్టీల్ బ్యాంకు కార్యక్రమం పార్లమెంట్ ఎకనామిక్ సర్వేఆఫ్‌బుక్‌లో ప్రచురితం కావటం గర్వంగా ఉందని హరీష్‌రావు అన్నారు.జాతీయ స్థాయిలో గుర్తింపు రావటం ఆనందంగా ఉందన్నారు. సిద్దిపేట ప్రజలకు అధికారులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ స్కూళ్లలోనూ నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పించి నాణ్యమైన విద్యా బోధనపై ప్రత్యేక దృష్టి సారించగా, జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మౌళిక వసతుల కల్పనకు నిధులు విడుదల చేసినట్లు సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి పేర్కొన్నారు. సోమవారం జగదేవ్‌పూర్‌లోని కస్తూర్భా బాలికల విద్యాలయం, మండల పరిధిలోని నిర్మల్ నగర్, ఆలిరాజిపేట ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మీకంగా సందర్శించారు. కెజిబివి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టుపై అవగాహన కల్పించారు. వసతులు, విద్యా బోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్భా పాఠశాలలో వంటగది, స్టోర్ రూంను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల అవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు.కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్దికి,విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు చోరవ చూపాలన్నారు. నిర్మల్‌నగర్, ఆలీరాజ్‌పేట పాఠశాలలకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని ఎంఈఓ ఉధయ భాస్కర్‌రెడ్డికి ఆదేశించారు. కెజిబివి పాఠశాలకు ప్రహరీ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుపగా సర్వేయర్‌తో భూ కొలతలు నిర్వహించి ప్రహరీ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆర్డీఒ బన్సీలాల్, తహసిల్దార్ కృష్ణమోహన్, ఎంపిడిఒ యాదగిరి, ఎఈఒ ఉధయభాస్కర్‌రెడ్డి, ఎంపిఒ శ్రీనివాస్‌వర్మ, కార్యదర్శి హరిప్రసాద్, కెజిబివి ప్రత్యేక అధికారి ఉమా మహేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 254 of 2024**
Between:
**VINATHI CHIT FUNDS PRIVATE LIMITED., BHUPALPALLY Branch**
**... Disputant**
AND
YASA JANARDHAN & Others
**... Opponents**
1. Sri.Yasa Janardhan S/o, Laxman Reddy, Age: 52 Years, Occu: ELECTRICIAN,O/o: KLP-8 INCLINE,Bhupalpally, R/o: Block - 52, Q.No: 1542, Manjurnagar, Bhupalpally.
2. Garaboina Rama krishna, S/o, Narsaiah, Age: 51 Years, Occu: COAL CUTTER, O/o: KTK-1, INCLINE, Bhupal pally, R/o: Kothagudem, Khammam.
3. Jakkula Ramesh Kumar, S/o, Lachaiah, Age: 48 Years, Occu: GENARAL MAZDOOR, O/o: KTK-5 INCLINE,Bhupalpally, R/o: Plot No. 437, Subhashcolony, Jayashankar Bhupalpally.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **09-08-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 255 of 2024**
Between:
**VINATHI CHIT FUNDS PRIVATE LIMITED., BHUPALPALLY Branch**
**... Disputant**
AND
GOVARDHANA ARUNA & Others
**... Opponents**
1. Govardhana Aruna, W/o, Laxmana Chary, Age: 49 Years, Occu: House Wife, R/o: H.No: 1-121, Hanuman Nagar, Bhupalpally.
2. Govardhana Laxmana Chary, S/o, Krishnama Chary, Age: 53 Years, Occu: L.P T, O/o: Z.P.H.S Kataram, R/o:H.No:1-121, Hanuman Nagar, Jayashankar Bhupalpally.
3. Molugu Sathish, S/o, Laxmaiah, Age: 39 Years, Occu: Genaral Mazdoor, O/o: KTK OCP, Bhupalpally, R/o: Plat No: 312, Krishna Colony, Jayashankar Bhupalpally.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **09-08-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 256 of 2024**
Between:
**VINATHI CHIT FUNDS PRIVATE LIMITED., BHUPALPALLY Branch**
**... Disputant**
AND
EDULA SRINIVAS & Others
**... Opponents**
1. Edula Srinivas, S/o, Narsaiah, Age: 51 Years, Occu: Security Guard, O/o: S&PC, Bhupalpally, R/o: H.No: 53-1560, Thousand Quarters, Jayashankar Bhupalpally.
2. Gundu Rajashekar, S/o, Narsaiah, Age: 47 Years, Occu: Security Guard, O/o: P&SC, Bhupalpally, R/o: H.No: 15-4-101, Jawaharnagar Colony, Jayashankar Bhupalpally.
3. Lonka Venkataiah, S/o, Rajaiah, Age: 50 Years, Occu: Security Guard, O/o: S&PC, R/o:H.No: Rukmapur, Mdl: Choppadandi, Karimnagar.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **09-08-2024** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

